కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని అశక్తతను అణగద్రొక్కి మేదస్సును, అవయవములకు ఉత్తేజాన్ని కలిగించును
కవిరాజ్ ఎన్ ఎన్. సేన్ & కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్.
18/1, 19, లోయర్ చిట్పూర్ రోడ్, కలకత్తా-1

Regd No M. 1118

సంపుటం 47 సంచిక 216

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

బుధవారం 9-11-1960

THE ANDHRA PATRIKA - MADRAS

6 పుటలు 7 నయాపైసలు

1895 నుంచి
నిర్దుష్టమైన వజ్రముల కొరకు
సురాజ్‌మల్స్
313, ESPLANADE, MADRAS-1

నదీజలాలతగాదాపై మధ్యవర్తిత్వానికి ఆంధ్రప్రభుత్వం ఒప్పుకోదు

మైసూరు మంత్రి చెన్నబసప్ప ప్రకటనకు శ్రీ అల్లూరి జవాబు

మహారాష్ట్రుల కోయనా ప్రాజెక్టువల్ల ముందుదెబ్బ మైసూరుకేనని హెచ్చరిక

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 8: "కృష్ణా గోదావరి నదీ జలాల పంపిణీ విషయం 1951 లోనే తేలిపోయినందున ఇక ఆ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఎల్లాంటి మధ్యవర్తిత్వమునకు వప్పుకోదు," అని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మరొకసారి నుస్పష్టంచేశారు.

శ్రీ కె. సి. రెడ్డి, శ్రీ చెన్నబసప్ప గార్లు ప్రకటనలను పురస్కరించుకొని విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానముగా పబ్లిక్ వర్క్సు మంత్రి ఇల్లా ఒక ప్రకటన చేశారు

"కృష్ణా, గోదావరినదీ జలాలగూర్చి నా అనంతు మిత్రుడు మైసూరు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ చెన్నబసప్ప ఇటీవల చేసిన ప్రకటనను చూచాను. ఈ సందర్భములో నేను లోగడ చేసిన ప్రకటనలో సవివరముగా ఇచ్చిన అంశాలను పునశ్చరణ చేయదలచలేదు. వానిని ఇంతవరకు ఎవరూ పూర్వపక్షము చేయలేదు అయినా ఈ క్రింది అంశాలను గూర్చి మరొకసారి పునరుద్ఘాటించదలచాను.

(1) 1951 లోని మైసూరు రాష్ట్రమునకు తుంగభద్ర ఎగువ ప్రాంతంతో మాత్రము ప్రసక్తి వుండేది. తుంగభద్ర జలాల వినియోగమును గూర్చి 1944 లో మైసూరు, మద్రాసు రాష్ట్రాల మధ్య సమ్మతమైన వప్పందము జరిగివుంది. అందువలన 1951 సమావేశములో అప్పట్లో ముఖ్యమంత్రి చెప్పినదానికి మించి మైసూరుకు కోరటానికి ఏమీ లేదు. ఆ సమావేశంలో అనాటి మైసూరు ముఖ్యమంత్రి మైసూరు - మద్రాసు, మైసూరు-హైదరాబాదుల మధ్య జరిగిన వప్పందాలను గమనించాలని మాత్రము కోరివున్నారు. 1951 వప్పందములవలన పాత వప్పందాలక్రింద మైసూరుకు సంక్రమించిన హక్కులకు ఎలాంటి భంగము వాటిల్లలేదు. గనుక 1951 వప్పందాన్ని మైసూరుకు ధృవపర్చాలనేది కేవలం లాంఛనము మాత్రమే.

1951 ఒప్పందంలో గల కొన్ని విషయాలనుగురించి ఏవో కొద్ది మార్పులు చేయమన్నారేగాని ప్రాతమైసూరు రాష్ట్రంకానీ, కొత్త తరువాత ఏర్పడిన మైసూరుకానీ ఒప్పందానికి చాలకాలం అభ్యంతరం చెప్పలేదు. 1951 నుండి వారు ఈ ఒడంబడిక మీదనే కృషి చేస్తున్నారు కాని ఒడంబడికను తిరస్కరించలేదు. 1957 అక్టోబరు నెలలో తుంగభద్రా డామువద్ద జరిగిన ఆంధ్ర మైసూరు ముఖ్యమంత్రుల నీటిపారుదల మంత్రులసమావేశం కార్యక్రమంలో నుండి కొన్నిభాగాలు ఉల్లేఖిస్తాను. ఆ సమావేశంలో తుంగభద్రా ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన హెడ్ వర్క్సు తాలువల విషయం చర్చింపబడింది. తుంగభద్రా ప్రాజెక్టు హెడ్ వర్క్సుకు సంబంధించిన ఈ క్రిందిపేరా చాలా ఆసక్తికరమైనది.

"1951 ప్రణాళికా సంఘ నిర్ణయాల కనుగుణంగా ప్రాత మద్రాసు రాష్ట్రం, హైదరాబాదు రాష్ట్రం అంగీకరించిన విధంగా రిజర్వాయరులోని నీరు ఇరువైపులా ఉపయోగించుకోవటానికి అంగీకరించబడింది ప్రస్తుతం ఆయా ప్రాంతాలు విరాష్ట్రంలో ఉన్నాయనే ప్రమేయంలేదు."

మా ఉభయ ప్రభుత్వాల మధ్య జరిగిన అత్యున్నతిస్థాయి చర్చలనుండి పరిగ్రహించబడిన ఈ భాగంవల్ల 1957 వ సంవత్సరంవరకూ మైసూరు ప్రభుత్వానికి 1951 ప్రణాళికా సంఘ నిర్ణయం ఎడల అభ్యంతరలేదని తెలుస్తూవుంది. ప్లానింగ్ కమిషన్ నిర్ణయాన్ని తీర్చుకాదనే ఉద్దేశ్యం కూడా మైసూరుకు అంతవరకూ లేదు ఈ తీర్పును తిరస్కరించే ఉద్దేశ్యం మైసూరుకు ఇటీవలనే కలిగినట్లు కనిపిస్తున్నది.

1951 ఒడంబడికలో ఆయారాష్ట్రాలలోని వ్యావసాయక క్షేత్రాలను పరిగణించటం జరిగిందే కాని నదీ శయ్యాపక్క దాపునవున్న వ్యావసాయిక క్షేత్రాల పరిగణన జరుగలేదని పునరుద్ఘాటిస్తున్నాను. ఎగువభాగంలో నదికి నీరు లభించే ప్రదేశాలు అధికంగా ఉంటాయనీ వ్యావసాయికభూమి తక్కువగా ఉంటుందనీ, దిగువకు రాను రాను వ్యవసాయయోగ్యమైన భూమి అధికమౌతుందని, ఇందుకు కారణం నదికి ఎగువప్రాంతాలలో భూమి నిటారుగా ఉండటమేననీ నేను ఇదివరకే చెప్పాను. అయినప్పటికీ రాష్ట్రంలోని వ్యావసాయిక క్షేత్రాలతో పోల్చి చూస్తే ఆంధ్రప్రదేశ్ ఆవుపరాలలో సగం మాత్రమే లభించింది. అసమత్వం అనే ప్రశ్న ఎక్కడ.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిలువమని తాము కోరటం లేదని అన్నందుకు మైసూరు పబ్లిక్ వర్క్సు మంత్రికి కృతజ్ఞుణ్ణి.

కొయినానీటిని పట్టిమకనుమలద్వారా అరేబియా సముద్రంలోకి మళ్లించే విషయంలో మైసూరు పబ్లిక్ వర్క్సు మంత్రి ఇంతకాలంగా ఉదాసీనంగా ఉండటం నాకు ఇంకా విభ్రాంతి కరంగానే ఉంది. ఈ మళ్ళింపు పథకంవల్ల ప్రథమంలో మైసూరు రాష్ట్ర వ్యవసాయమూ, ఆ తరవాత కృష్ణానదీ పరీవాహకప్రదేశంలోని నిటిపారుదల సౌకర్యాలూకూడా దెబ్బ తింటాయి.

గోవాప్రజలకు స్వేచ్ఛ: సమితికి తీర్మానం

భారత్‌తోపాటు 7 ఆసియా, ఆఫ్రికా రాజ్యాల ప్రతిపాదన

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 8, గోవాతోసహా 18 విదేశస్థావరాలు పారతంత్ర్యంనుంచి త్వరితగతిని విముక్తి పొందడానికి వీలుగా అక్కడి ప్రజలు ప్రజాస్వామ్యబద్ధమైన రాజకీయ కార్యక్రమాలలో పాల్గొనడానికి పూర్తి స్వేచ్ఛను యివ్వాలని కోరుతూ భారత్, మరి ఏడుఆసియా, ఆఫ్రికా దేశాలు ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధిసభలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించనున్నట్లు తెలుస్తున్నది. ఈ స్థావరాలు పోర్చుగల్, స్పెయిన్‌ల పాలనలో వున్నవి.

ఈ 18 ప్రాంతాలను స్వయంపాలనాధికారం లేనివిగా తీర్మానంలో ఉదహరించనున్నారట

ఐక్యరాజ్యసమితి ప్రణాళిక 73 వ నిబంధన ననుసరించి స్పెయిన్, పోర్చుగల్‌లో ఈ ప్రాంతాలకు సంబంధించిన సమాచారాన్ని విధిగా సమితికి అందజేయవలెనని, ఇంగులో ఆలస్యం ఎంతమాత్రం తగదని అష్టరాజ్య తీర్మానం స్పష్టం చెయ్యదలచింది.

భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ తీర్మానంపై ప్రసంగించనున్నారు. భారతతోపాటు ఘనా, గినో, ఇరాన్, శ్రీ లంక, సైబీరియా, జోర్డాన్, సంయుక్తఆరబ్ రిపబ్లిక్‌లు ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తవి.

ధర్మకర్తృత్వసంఘం, సమితి సర్వ ప్రతినిధిసభ తీర్మానాన్ని ఆమోదించగలవనే ఆసియా, ఆఫ్రికావర్గాలు ఆశిస్తున్నవి.

అల్లూరి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, నవంబరు 8 పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కేంద్ర వరద నిరోధక మంత్రివర్గ సమావేశములో పాల్గొనుటకు 11 వ తేదీన విమానములో ఢిల్లీ వెళ్లి 18 వ తేదీకి తిరిగి వస్తారు.

పళ్ళంరాజు పరతులకు ఐక్యసంఘటన నిరాకరణ

కాంగ్రెస్ అధ్యక్షునికి లేఖ: వర్గాలు రద్దు కావలసి అధికారపక్షం స్పష్టీకరణ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, నవంబరు 8: ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవీ స్వీకరణకు శ్రీ మల్లిపూడి పళ్లంరాజు విధించిన పరతులు ఏవీ ఢిల్లీ వప్పందములో లేవనీ, అందువల్ల వాటికి అంగీకరించజాలమనీ ఐక్యసంఘటన నాయకులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రభృతులు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డికి వ్రాసినట్లు తెలుస్తోంది.

వారి లేఖలో ఈ అంశాలు వున్నట్లు తెలుస్తోంది "శ్రీ పళ్లంరాజుగారిని ఏకగ్రీవముగా అధ్యక్షులుగా ఎన్నుకోవడానికే ఢిల్లీలో వప్పందము జరిగింది. శ్రీ పళ్లంరాజుగారు అధ్యక్ష స్వీకరణకు పెట్టిన షరతులు మాకు అంగీకారయోగ్యము కావు. కార్యవర్గాన్ని మార్చాలని ఢిల్లీలో అనుకోలేదు. పాత కార్యవర్గమే వుండాలి పాత కార్యకార్యవర్గాన్ని మార్చవలిస్తే సర్వసభ్య సమావేశమే దాన్ని ఎన్నుకోవాలి. శ్రీ పళ్లంరాజుగారు రాజీనామా ఇచ్చినందువలన ఎన్నికలసంఘంలో ఏర్పడే ఖాళీలో శ్రీ సరోత్తమరెడ్డినే ఎన్నుకోవాలన్నది సవ్యమైన పద్ధతేగాదు. ప్రదేశ్ కాంగ్రెసుకు ఇష్టమైనవారినే ఎన్నుకోనివ్వాలి. ఎట్టి నిబంధనలేకుండా శ్రీ పళ్లంరాజుగారు అధ్యక్ష పదవీ స్వీకరణకు అంగీకరించకపోతే శ్రీ సరోత్తమరెడ్డిపై 168 గురు సంతకాలుపెట్టి పంపిన అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించనివ్వాలి. ఈ విషయంలో కాంగ్రెసు అధ్యక్షులు వెంటనే తగు నిర్ణయాన్ని ప్రకటించాలి"

అధికారపక్షానికి చెందిన నాయకుడొకరు ఇల్లా చెప్పారు. "శ్రీ పళ్లంరాజుగారి పేరును అధ్యక్షపదవికి ప్రతిపాదించినవారు ఐక్యసంఘటనవారు. శ్రీ పళ్లంరాజు అధ్యక్షపదవి అంగీకరించారు. అయితే వారు కోరుతున్నవి చాలా ముఖ్యమైన కోర్కెలు. ఒకటి: ఉభయవర్గాలవారు తమలో సంపూర్ణ విశ్వాసము వుంచి సహకారము ఇవ్వాలని రెండు ఐక్యసంఘటన రద్దుకావాలని. కాంగ్రెసు సంస్థకు ప్రతిగా ఐక్యసంఘటన సృష్టి పెంచుకుంటూ వస్తూవుంటే అసలు సంస్థకే దుష్పుగాదా. నిబంధనలకు వ్యతిరేకముగా శిక్షణకు విరుద్ధముగా కాంగ్రెసు ప్రాథమిక నిబంధనలనుల్లంఘించి ఏర్పడిన వర్గాన్ని రద్దు చేస్తేనే గాని ఐక్యత అనేది సాధ్యము కాదు. మూడవ కార్యవర్గము కాదని మేము ముఖ్యమంత్రి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులని బలపరచేవారమని చెపుతున్నాము."

"ఇక శ్రీ పళ్ళంరాజుగారు అడిగేది కార్యవర్గ నిర్ణయంలో స్వేచ్ఛ. వారి ఇష్టము వచ్చిన కార్యవర్గాన్ని నిర్ణయం చేసుకోవడము చిరకాలముగా ఆంధ్రలో వస్తున్న సాంప్రదాయము. ప్రకాశముగారికి రంగాకి పోటీ జరిగినప్పుడు, పళ్ళంరాజుకు రంగాకు పోటీ జరిగినప్పుడు, రంగాకి సంజీవరెడ్డికి పోటీ జరిగినప్పుడు ఎట్లా తీవ్రముగా పోటీ జరిగినా వారికే కార్యవర్గ నిర్ణయ స్వేచ్ఛ ఇవ్వబడింది. హృదయపూర్వకమైన మార్పులేకుండా కొత్త అధ్యక్షుని తెచ్చి పెడదామన్నందువల్ల ఎవరికీ ప్రయోజనములేదు. కార్యవర్గ నిర్ణయములో మేము అధ్యక్షునికి సంపూర్ణ స్వేచ్ఛ ఇస్తున్నాము."

శ్రీ పళ్లంరాజుగారు కాంగ్రెసు అధ్యక్షుల సమాధానముకోసము నిరీక్షిస్తున్నారని తెలుస్తోంది. మొదట 7,8 తేదీలలోగా వారి సమాధానము రాగలదని ఉభయవర్గాల నాయకులను సమావేశపరచ దలచుకున్నారు. వారి సమాధానము వచ్చినవెంటనే ఉభయవర్గాల నాయకులను పిలచి సమాధానమార్గాన్ని, ఐక్యతాసాధన విషయాలను గూర్చి ముచ్చటించగలరని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది.

అమెరికా అధ్యక్ష ఎన్నిక

మొదటి పోలింగ్

న్యూయార్కు, నవంబర్ 8: న్యూహాంప్ షైర్‌లోని పర్వత ప్రాంతాలకు సంబంధించిన కాలుసు గ్రామాలు ఓటింగు చేయటంతో 1960 అమెరికా అధ్యక్షుని ఎన్నిక నేడు ప్రారంభమైంది. ఈ గ్రామాల వారంతా నిక్సన్‌కే ఓటు వేశారు.

మిల్స్ ఫీల్డు గ్రామంలో క్రిస్కిన్‌కు కెనడికి 4-1 ఓట్లు వచ్చాయి.

అర్ధరాత్రి గడిచిన కొద్దిక్షణాలలో మొదటి ఓటుపోలయింది. ఒకనిమిషంలో ఫలితం ప్రకటింప బడింది. 1896 నుండి మిల్స్ ఫీల్డు గ్రామం విజయం డయ్యే అభ్యర్థికే ఓటు వేస్తూ వచ్చింది.

హార్ కాటిట్స్‌లో శ్రీ నిక్సన్‌కు 7 కెనడీకి 5 ఓట్లు వచ్చాయి.

మిడ్నీలో శ్రీ నిక్సన్‌కు 9 ఓట్లు రాగా శ్రీ కెనడీ ఏమీ రాలేదు.

వాటర్ విల్లీ నాలిలో నిక్సన్ కెనడీలకు 20-2 ఓట్లు వచ్చాయి.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అణుశక్తి కృత ఔషధ విభాగం

మూడవప్రణాళికలోస్థాపనకు రు 15 లక్షలు ప్రభుత్వ మంజూరు: శ్రీ పి.వి.జి.రాజు చెప్పిక

హైదరాబాద్, నవంబర్ 7: "మూడవ ప్రణాళికా కాలంలో ఆంధ్ర విశ్వ విద్యాలయంలో, అణుశక్తితో ఔషధాలు తయారుచేసే విభాగాన్ని నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం రు 15 లక్షలు మంజూరు చేసింది. ఇందుకుగాను రు 20 లక్షల వరకు విశ్వ విద్యాలయ విరాళాల సంఘం ఆర్థిక సహాయం చేస్తుందని భావిస్తున్నాము" అని ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడిక్కడ చెప్పారు.

ఈ పథకం క్రింద మొత్తం రు 40 లక్షల ఖర్చు అంచనా వేయబడిందని శ్రీ రాజు పత్రికా విలేఖరులకు తెలిపారు.

తాను ప్రతిపాదించిన ఆరోగ్యభీమా పథకం విషయమై అడుగగా "కేంద్ర ఆరోగ్య మండలి పథకంను అన్ని రాష్ట్రాలకు పంపుతుంది. రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయం తెలుసుకొన్న తరువాత కేంద్రం ఈ విషయంలో చర్యలు తీసుకుంటుంది. ఆంధ్రప్రదేశ్ మాత్రం కొద్దికాలంలో ఈ పథకంను అమలు జరుపుతుంది" అని శ్రీ పి. వి. జి. రాజు అన్నారు.

వైద్య నిపుణులను పరిపాలకులుగా నియమించే పద్ధతిని గర్హిస్తూ "అలా చేయటం వైద్య వృత్తికి తీవ్ర అన్యాయం చేయటమే" అన్నారు.

భాయీసాబ్

"కథాకళికి, కథక్‌కూ తేడా ఏమిటంటావా? ఒకటి స్త్రీ లింగం: మరొకటి పుంలింగం తెలిసిందా?"

దక్షిణకోస్తా రాయలసీమ ప్రాంతాల్లో వర్షసూచన

మద్రాసు, నవంబరు 8 ఉరుములతో కూడిన జల్లులు లేదా వర్షం మద్రాసు రాష్ట్రంలోను, రాయలసీమ, ఆంధ్రప్రదేశ్ దక్షిణకోస్తా ప్రాంతాలలోను రేపు సాయంత్రంవరకు బాగానే కురుస్తుంది. ఆంధ్రలోని ఇతర ప్రాంతాల్లోకూడా చెదురుగా పడుతుంది.

దక్షిణ మద్రాసు రాష్ట్రంలో చాలా ఎక్కువగాను, ఉత్తర మద్రాసు రాష్ట్రంలో చెదురుగాను వచ్చే 48 గంటలలోగా కురుస్తుంది

మద్రాసులో వర్షం

మద్రాసు, నవంబర్ 8: నిన్న ఉదయము నుంచి ఈ సాయంత్రం 4 గంటల వరకు 3.24 సెంటిమీటర్ల వర్షం కురిసింది

ఈక్వెడారియన్ విమానానికి ప్రమాదం

37 మందికి ఉపద్రవం

క్విటో (ఈక్వెడార్), నవంబరు 8. గయక్విల్ నుండి క్విటోకు బయలుదేరిన ఒక ఈక్వెడారియన్ విమానం మార్గమధ్యంలో కూలిపోయింది. ఈ విమానంలో వైమానికులుకాక 37 గురు ప్రయాణీకులు వున్నారు.

ప్రాచీన కాలమునుండియు అమెరికా ఆది నివాసులు పొగాకును లక్ష్మీదేవి శక్తియొక్క వర ప్రసాదమని పూజించేవారు పండుగ సందర్భములందు యజ్ఞయాగములందు పొగాకు ఎండబెట్టి ఆనావృష్టి కాలములందు పొగాకు పొడిగారిలో నల్లబడేది సముద్రతీరములో నేకలు లేకపోయినప్పుడు ఆది నివాసులు పొగాకు తమకలను తీరేలా అక్కడక్కడా వలేవారు

పొగాకు గాథ...2

దక్షిణాఫ్రికాపై ఆఫ్రికన్ కార్మికుల తిరుగుబాటు

బంగారు గనులలో, చక్కెర పరిశ్రమలలో పనిచేసేందుకు తిరస్కృతి

జొహానెస్‌బర్గ్, నవంబర్ 8: దక్షిణాఫ్రికా బంగారు గనులలో, నేటాల్ చక్కెర పరిశ్రమలలో పనులను స్వీకరించరాదని ట్రాన్స్కీలోని ఎలిఫెంట్ హిల్‌లో, సమావేశమైన 12 వేలమంది పోండో కొండజాతివారు తీర్మానించినట్లు యిక్కడకు వార్తలు చేరినవి. ఆ సంస్థలకు కార్మికులను రిక్రూట్ చేస్తున్నారు.

దక్షిణాఫ్రికాప్రభుత్వపుబంటోవిధానంపై పోండో జాతివాలు కొలది నెలలుగా తిరుగుబాటు జరుపుతున్నారు. జాతివివక్షత విధానంకింద పోండోలాండ్ రిజర్వులో "బండోస్తాన్" ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయమై వున్నది

పోండో జాతివారు ఇంతపెద్దపెటున బహిష్కారోద్యమం తలపెట్టడం ప్రభుత్వానికి సవాలుగా యెంచుతున్నారు. "బాధాకరమైన ఏర్పాట్లను తొలగించి మరింత సమర్థంగా పరిపాలనకొనసాగించే ఉద్దేశంతో బంటూ చట్టశాఖా మంత్రి డివట్ నెల్ నిన్న ప్రిటోరియాలో కొన్ని ఉత్తరవులు జారీ చేశారు.

జాతీయ అభివృద్ధి మండలి ఫక్కీలో రాష్ట్రీయ మండలులు

జిల్లాపరిషత్ సభ్యులతో ఏర్పాటు చేయవచ్చని రాష్ట్రాలకు కేంద్రం సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 8: కేంద్రంలోని జాతీయాభివృద్ధిమండలి నమూనాలో రాష్ట్రఅభివృద్ధి మండలులను ఏర్పాటుచేస్తే బాగుంటుందని కేంద్రప్రభుత్వము రాష్ట్రప్రభుత్వాలకు సూచించింది.

సమాజ వికాస మంత్రిత్వము పంపిన వివరణ పత్రములో జిల్లాపరిషత్ అధ్యక్షులను సభ్యులుగా ఏర్పాటు చేయవచ్చని సూచించారు.

గ్రామాలలో పథకాలను అందరితో కలిసి గ్రామసభను ఏర్పాటుచేసి దానికి చట్టరీత్యా పూర్తి పరిగణన ఇవ్వాలనీ, ఈ గ్రామ సభల బాధ్యతను గ్రామ పంచాయతీల పరం చేయాలని కూడా సమాజ వికాస మంత్రిత్వము మరొక ప్రధానమైన సూచనను కూడా చేశారు.

పంచాయతీ సభ్యులకు దేశంలోను, విదేశాలలోను పర్యటనకు ఏర్పాటు చేయాలని కూడా కేంద్ర మంత్రిత్వము వారు ఉద్దేశిస్తున్నట్లు చెల్లడించారు. ఇందు నిమిత్తము తృతీయ ప్రణాళికా కాలంలో కోటిరూపాయలు కావలసి వుంటుందని అంచనా వేశారు.

దేవసుందరి

టెండరు నోటీసు

తిరుమల తిరుపతి దేవస్థానములు
రవాణాశాఖ, తిరుపతి.

165// డబ్ల్యు బి డాడ్జి కే ఇ డబ్ల్యు ట్రిప్లెక్స్ టైప్ లారీబాడీలు 4 కట్లు పనిని చేయుటకై యీ క్రింది సంతకం దారునిచే సీలువేసిన టెండర్లు 18-11-60 తేదీనగాని అంతకు ముందుగాని చేరునట్లు కోరబడుచున్నవి. టెండరు వివరములు, యితర స్పెసిఫికేషనులు కావలసినవారు ట్రాన్స్‌పోర్టు ఇంజనీరు, టి టి దేవస్థానములు తిరుపతి వారికి దరఖాస్తు చేసి, పొందవచ్చును. టెండర్లు 19-11-60 తేదీన సా॥ 4 గంటలకు తెరువబడును.

(సం) సి అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
టి టి. దేవస్థానములు, తిరుపతి.

టెండరు నోటీసు

ఏలూరు మునిసిపాలిటీ

1960-61 సంవత్సరమునకు మ్యునిసిపల్ సబ్బంది నిమిత్తం చేసేతి చీరలు ధోవతులు, ఖండువాలు, చొక్కాగుడ్డలు వగైరా ఖరఫరా చేసేందుకు టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండర్లు 17-11-1960 సాయంకాలం 4 గంటలవరకూ తీసికొనబడును. టెండర్లు ఆరోజునే సాయంకాలం 4-30 గంటలకు కమీషనరుగారిచే తెరువబడును.

మ్యునిసిపల్ ఆఫీసులో రూ. 2/-లు చెల్లించిన టెండరు షెడ్యూళ్లు పొందవచ్చును. యితర వివరములు కావలసిన యెడల, మ్యునిసిపలు ఆఫీసు పనిచేయు రోజులలో పనిచేసే వేళలో, ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును

మునిసిపల్ ఆఫీసు, కె శామ్యుయల్,
ఏలూరు, 1-11-60 మునిసిపల్ కమిషనర్

ది ఈస్ట్రిన్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,

మద్రాసు-నాగపట్నం/స్ట్రెయిట్స్

I. S. S. "స్టేట్ ఆఫ్ మద్రాస్"

తేదీ 10-11-60న మద్రాసునుండియు తేదీ 11-11-60 నాగపట్నంనుండియు బయలుదేరును మద్రాసులో ఓడ యెక్కు యోగ్యాట్లు నాస్తుక్వెలో ఉదయం 11 గంటల నుండి ప్రారంభ మగును. నౌక సా॥ 4 గంటలకు రేవువదలును.

కరెన్సీని ఇండియానుండి విదేశాలకు తీసికొనిపోవుటకుగాని, విదేశాలనుండి ఇండియాకు తెచ్చుటకుగాని రు 75 లకు పరిమితముచేసి, యిటీవలనే రిజర్వుబ్యాంకు జారీచేసిన నష్టులకు విషయము ప్రయాణికుల ప్రత్యేక గమనికకు తీసికొని రావలసినది ఈ నిబంధన విదేశీ కరెన్సీకి వర్తింపదు కస్టమ్స్‌వారికి యెఱుకపర్చి, విదేశీ కరెన్సీ యెంత మొత్తమైన తేవచ్చును పై నోటిఫికేషన్ కాపీ మా ఆఫీసునందు చూచుకొనవచ్చును. ఏజెంట్లు

కే.పి.వి. షేక్ మహమ్మద్
బ్రదర్ అండ్ కంపెనీ,
41, లింగిచెట్టివీధి, మద్రాసు-1.
ఫోన్ 4972 తంతి Eastshipco

రాజకీయ బాధితులకు చేసేసహాయం

బీహారులో కమ్యూనిస్టులకు కూడా లభించేఅవకాశం

పాట్నా, నవంబర్ 7. స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న శిక్ష, ఇతర కష్టాలనుభవించిన కమ్యూనిస్టు రాజకీయ బాధితులకు సహాయ నిధినుండి విరాళాలిచ్చేందుగు బీహారు ప్రభుత్వం నిశ్చయించింది.

కమ్యూనిస్టు రాజకీయ బాధితుల కోరికలపై ప్రభుత్వం అవుపరచర్యతీసుకున్నదని ముఖ్యమంత్రి శ్రీ కృష్ణ సిన్హా ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ కేదారనందన్ (కమ్యూనిస్టు)కు వ్రాతమూలకంగా తెల్పారు

రిటైరయిన ప్రభుత్వోద్యోగులకు ఉచితవైద్యచికిత్సా సదుపాయాన్ని కల్పించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆరోగ్యశాఖమంత్రి శ్రీ పటేల్ ఒక సభ్యునికి సమాధానమిచ్చారు.

కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, సచిత్రవారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
చిన్నగంజాం	గుంటూరు
పెదకూరపాడు	,,

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ప్రకటన

కంకిపాడు (కృష్ణా జిల్లా) లో ఆంధ్ర పత్రిక, సచిత్ర వారపత్రిక భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు శ్రీ ఎన్. వన్నూర్ స్థానాన శ్రీ జి. ఆంజనేయులు 5-11-60 తేది నుండి నియమింపబడినారు.

మేనేజరు,
ఆంధ్ర పత్రిక.

ఎలెక్ట్రిక్ ఇస్త్రీపెట్టెలు, స్టవ్‌లు, హాట్ ప్లేట్లు, థర్మర్లన్ వాటర్ హీటర్లు, సాస్‌పాన్స్, & కెటిల్స్ అనేకరకములు విక్రయమునకు గలవు
BASHEER'S NOVELTY PALACE, 112, Devaraja Mudali Street, Madras-8

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు క్రింది సంతకముదారుచేగాని లేక, వారి అధికారముగలవారిచేగాని 22-11-60 తేదీ మ॥ 12 గంటలనుండి సా॥ 4 గంటల వరకు నర్సరావుపేట మునిసిపల్ ఆఫీసులో సీలువేసిన టెండర్లు అంగుకొనబడును.

పనులు రోడ్లు, దుమ్ములేని పైకప్పుగల రోడ్లు, బిల్డింగులు వగైరా. పనుల విలువ రు 43,000/-

ఇతర వివరములు దరఖాస్తుచేసిపొందవచ్చును. కే సత్యనారాయణ,
కమిషనరు.
నర్సరావుపేట మునిసిపాలిటీ.
నర్సరావుపేట, గుంటూరుజిల్లా.

క్రీడలు

రష్యాకే తిరిగి చెస్ ఛాంపియన్‌షిప్

ప్రపంచం పోటీలు: తాజాస్థితి

బెర్లిన్ (తూర్పువిభాగం), నవంబర్ 7 లీప్‌జిగ్‌లో జరుగుతున్న ప్రపంచ చతురంగ ఒలింపిక్ పోటీలలో ఇంకా ఒక్క వరుస ఆ (మ్యాచీలు (రౌండ్) జరుగవలసి వుండగా అమెరికాకంటె ఆరుపాయింట్ల ఆధిక్యతలోవున్న సోవియెట్ యూనియన్, ఛాంపియన్ షిప్‌ను గెలుచుకొన్నదనే చెప్పవచ్చు.

క్రితంసారికూడా ఈ ఛాంపియన్ షిప్‌ను గెలుచుకొనివున్న రష్యా పదవ రౌండ్‌లో రుమేనియాను 3-1 గేములలో ఓడించి మొత్తం 31 పాయింట్లు సంపాదించివున్నది పదవ రౌండ్‌లోని అమెరికా, చెకోస్లావాకియాతో ఇంకా రెండు గేములు ఆడవలసి వుండగా 25 పాయింట్లు సాధించి వున్నది.

స్వీడన్‌చే భారత్ ఓటమి

తొమ్మిదవ రౌండ్‌లో స్వీడన్ భారత్‌పై 2-1 గేములతో గెలుపొందింది ఒకమ్యాచి డ్రాఅయింది

గతరాత్రి 10 వ రౌండ్ పోటీలు పరిసమాప్తమయ్యేసరికి వివిధ దేశాలు సాధించిన పాయింట్ల వివరమిది.

సోవియెట్ యూనియన్-31
అమెరికా 25
యుగోస్లావియా 22
బల్గేరియా-19½
హంగరీ-19
చెకోస్లావాకియా-18, తూర్పుజర్మనీ 17½, అల్లెంటినా-17½ పశ్చిమ జర్మనీ 16½, హాలెండ్, బ్రిటన్, రుమేనియా తలా-15

ఆంధ్ర హైదరాబాద్ క్రికెట్ పోటీ

స్థలం మార్పు

హైదరాబాద్, నవంబర్ 8. ఆంధ్ర హైదరాబాద్‌కు రంజీట్రోఫీ జాతీయ క్రికెట్ దక్షిణ మండలం లీగ్ పోటీలో గడప కట్టిపించినట్లు నిజామాబాద్‌లోగాక సికిందరాబాద్‌లోని రైల్వే గ్రౌండ్స్‌లో జరుగగలవని హైదరాబాద్ క్రికెట్ సంఘ సంయుక్త కార్యదర్శి తెలియచేశారు.

తేదీలలో మార్పులేదు. నవంబర్ 19, 20, 21 తేదీలలోనే పోటీ జరుగుతుంది

మద్రాసుకు గోపీనాథ్ నాయకత్వం

మద్రాసు, నవంబర్ 8 నవంబర్ 19 నుంచి త్రివేండ్రంలో కేరళతో పోటీ చెయ్యగల మద్రాసు రంజీట్రోఫీ క్రికెట్ జట్టుకు శ్రీ సి. డి. గోపీనాథ్ నాయకుడుగా ఎన్నికైన్నారు జట్టులో ఇంకా క్రిందివారు కిలరు.

శ్రీయుతులు ఏ జి. కృపాల్‌సింగ్, ఎ. జి. మిన్నాసింగ్, వి. వి కుమార్, పి. కె చెల్లియప్ప (వికెట్ కీపర్), జె సి. పటేల్, ఎమ్. బాలకృష్ణన్, యు. ప్రభాకరరావు, బి. ఆర్. శేఖర్, ఎమ్ ఎమ్. కుమార్, వి. శ్రీధర్.

యలమంచిలిలో వాలీబాల్ పోటీ

యలమంచిలి, నవంబర్ 7 మూడవ తేదీన యలమంచిలి స్పోర్ట్స్ యూనియన్ క్లబ్బుకు రాయవరం టీముకు హైస్కూలు ఆవరణలో వాలీబాల్ పోటీ పందెము జరుగగా స్థానిక జట్టు 27 ముతో గెలుపొందింది. యలమంచిలి జట్టు నాయకుడు శ్రీ పి. మల్లికార్జునరావు. (సు. వి)

వాలీబాల్ పోటీల వాయిదా

మద్రాసు, నవంబరు 7 దక్షిణభారత అంతర్విశ్వవిద్యాలయవాలీబాల్ పోటీలు నేడు యిక్కడ వర్షం మూలాన కొనసాగలేగు. ఉత్కళ్ - ఉస్మానియా సెమిఫైనలు పోటీ మంగళవారంనాటికి వాయిదాపడింది.

సికిందరాబాద్ రైల్వేపోటీ "డ్రా"

రోవర్స్ కప్ ఫుట్‌బాల్

బొంబాయి, నవంబర్ 7 నేడిక్కడ రోవర్స్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటు రెండవ ఘట్టంలో సికిందరాబాద్ టీము ఐ. ఎమ్. ఇసెంటర్, బెంగుళూరు జట్టు సదరన్ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లు సమవుజ్జీ అయినవి

ఎటూ గోలు కాలేదు పోటీ ఏమీ రక్తి కట్టలేదు.

జాతీయ బాస్కెట్ బాల్‌పోటీ

మద్రాసు జట్టు ఎన్నిక

మద్రాసు, నవంబరు 8 నవంబరు 29 వ తేదీనుండి డిసెంబర్ నాల్గవ తేదీవరకు జయపూర్‌లో జరుగనున్న జాతీయ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనవలసిన మద్రాసు జట్టుకు తాత్కాలికంగా క్రింది ఆటగాళ్లు ఎన్నికైనారు

సీనియర్‌లు: రాజేంద్రన్, ఆల్వా, భాను ప్రసాద్, సి శ్రీనివాసన్, గణేశ్ రాజు, వెంకటరామన్, ఈశ్వరన్, మీనాక్షి సుందరం, సంతానం, స్వామినాథన్, శివసుబ్రహ్మణ్యం, కమల్, శేషన్, నటరాజన్.

జూనియర్‌లు: మందాచలం, సమ్మగసుందరం, చిన్నకృష్ణరాజ్, పాండ, సలీముద్దీన్, ధనపాలన్, కౌముదీసుందరం, వేలాయుధన్, చంద్రశేఖరం, జకరయ్య, తిరుజ్ఞాన సంబంధం, రంగరాజు, బోస్, జయంతి.

బొంబాయిలో ఆసియా టేబుల్ టెన్నిస్

జపాన్, వియత్‌నామ్‌లు పాల్గొంటవట

బొంబాయి, నవంబరు 7. డిసెంబర్ 10 నుంచి 18 వ తేదీవరకు యిక్కడ జరుగనున్న ఐదవ ఆసియా టేబుల్ టెన్నిస్ పోటీలలో ప్రపంచ ఛాంపియనులు జపాన్, ఆసియా, ఛాంపియనులు వియత్ నామ్‌తో సహా 12 దేశాలు పాల్గొంటవి

స్త్రీల ఛాంపియన్‌షిప్‌కు ఆరుదేశాలు పోటీ చేస్తవి.

జపాన్, వియత్ నామ్, పాకిస్తాన్, శ్రీలంక, నేపాల్, మలయా, బర్మా, కంబోడియా, సింగపూర్, ఆఫ్ఘనిస్తాన్, పర్షియా, దక్షిణకొరియాలు పురుషుల పోటీలలో పాల్గొంటవి.

స్త్రీల పోటీలలో జపాన్, కొరియా హాంగ్ కాంగ్, పాకిస్తాన్ భారత సింహళాలు పోటీచేస్తవి.

టెన్నిస్ వార్తలు

క్రొమార్ బృందంలో చేరినట్లు వదంతిగా వున్న ఇటాలియన్ ఆటగాడు శ్రీ పట్రాంజిలి డెలిస్‌కవ్ టెన్నిస్ పోటీలలో పాల్గొనడానికి ఆస్ట్రేలియా లాన్ టెన్నిస్ సంఘం అభ్యంతరం చెప్పదని సిడ్నీనలు వార్త చేరింది.

డేవిస్ కప్ చివరి రౌండ్‌లలో పోటీ చేయనున్న అమెరికా జట్టుకు ఆస్ట్రేలియన్ ప్రొఫెషనల్ లాన్ టెన్నిస్ శిక్షకుడు శ్రీ పెయల్స్ నియమించబడినట్లు సిడ్నీవార్త.

బెంగాల్ లాన్ టెన్నిస్ సంఘం రాష్ట్ర ఆటగాళ్లకు క్రింద ర్యాంకులను నిర్ణయించింది.

సీనియర్‌లు: (1) నరేష్ మూర్ (2) జయదీప్ ముఖర్జీ (3) ఎస్ అక్తార్ అలీ (4) ప్రేమ్ జిత్ లాల్ (5) సుమంత్ మిశ్రా.

జూనియర్‌లు: హీరాలాల్ దాస్ (2)(1) గోపాల్ రాయ్ (3) అజిత్ లాల్.

కాంగ్రెస్‌లో అజాంజాహికార్మికుల చేరిక

వరంగల్, నవంబర్ 7. దాదాపు 200 మంది ఆజాంజాహిమిల్లుకు చెందిన కార్మికులు, జిల్లాకాంగ్రెసు ఉపాధ్యక్షులైన డాక్టరు టి. యస్. మూర్తి నాయకత్వంలో కాంగ్రెసులో చేరిపోతున్నట్లు ప్రకటించారు ఆజంజాహిమిల్లులో కమ్యూనిస్టులుగా గత 20 సంవత్సరాలనుంచి వుంటూ ఇటీవల ఆవార్డీకి వారు రాజీనామా ఇచ్చి యునైటెడ్ ఫ్రంటుగా ఏర్పడ్డారు ఇప్పుడు వీరంతా కాంగ్రెస్‌లో చేరిపోయారు.

రాష్ట్ర అంతటా పంచాయతీ వార్షికోత్సవాలు

కణితి-యలమంచిలి

కణితి పంచాయతీ సమితిలోని 24 గ్రామాలలోను పంచాయతీ వార్షికోత్సవాలు జరిగాయి పటాకోత్సవాలు, ప్రభాత ఫేరీలు, స్కూలు పిల్లల పూరేగింపులు, శ్రమదానం, బహిరంగ సభలు, వినోద కార్యక్రమాలు జరిగాయి. నడుపూరు, పెండుగెంటాడ, బాలచెరువు, కొర్రాడ, గాజువాక, ములగెడ, మిండి శ్రీహరిపురం, కణితిలో జరిగిన ఉత్సవాలలో సమితి అధ్యక్షులు, బి. డి వో పాల్గొన్నారు. మిగిలిన 15 గ్రామాలలోను విస్తరణాధికారులు హాజరయ్యారు. నాలుగు పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనాలు ఉచితంగా ఏర్పాటు చేశారు. పిలకవాని పాలెంలో స్కూలు భవనం బహూకరించారు. మిండిలో కొత్త స్కూలు భవనం, నడుపూరులో పశువైద్య ప్రథమ చికిత్సా కేంద్రం సమితి అధ్యక్షులు ప్రారంభించారు. నడుపూరులో గ్రామ చావడికి పునాది వేశారు. తుంగలం, నడుపూరు చెరువుగట్లను కొబ్బరిచెట్లు నాటారు.

యలమంచిలిలో పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ ఓరుగంటి లక్ష్మీనారాయణ అధ్వర్యాన పంచాయతీ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. పట్టణాన్ని సుందరంగా అలంకరించారు. అసిస్టెంటు కలెక్టరు శ్రీ ఎం.వి రాజగోపాల్ పతాకోత్సవం చేశారు. విద్యార్థులు ఫర్లాంగు పొడవున వూరేగింపు జరిపారు. మిఠాయిలు, పలకలు పంచిపెట్టారు. అధికారులతో సహా శ్రమదానంలో పాల్గొన్నారు. మొక్కలు నాటారు. పశు వైద్యశాలకు శ్రీ సి. వి. సూర్యనారాయణరాజు (ఎం. ఎల్. ఏ) శంకుస్థాపన చేశారు. రేడియో పార్కులో సాయంకాలం శ్రీ పూట కూటి రామస్వామి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

సోంపేట - కాశింకోట

శ్రీకాకుళం జిల్లా సోంపేట పంచాయతీ సమితిలో పంచాయతీ వార్షికోత్సవం ఉత్సాహంగా జరిగింది. గ్రామీణులు శ్రమదానం చేసి, 52 మట్టి రోడ్లు, అయిదు మంచినీటి బావులు, పదిమరుగుదొడ్లు తీశారు. మూడు స్కూలు భవనాలు నిర్మించారు. ఆరు చోట్ల పిల్లలకు మధ్యాహ్నం భోజన వసతి, రెండు పిల్లల పార్కులు, ఒక కోళ్ళ పెంపకం కేంద్రం, అయిదు మహిళా మండలులు, రెండు గ్రంథాలయాలు, నాలుగు యువజన క్లబ్బులు, రెండు సహకార సంఘాలు ప్రారంభించారు. 58 ఎరువుల గోతులు త్రవ్వారు.

తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. రామస్వామి కమ్మరం ఉమ్మడి కేంద్రానికి, సమితి అధ్యక్షులు శ్రీ మల్లా అప్పలస్వామి పరనాలయానికి ప్రారంభోత్సవం చేశారు. బి. డి. వో శ్రీ గన్ని పద్మనాభరావు, శ్రీ పి. నరసింహారావు ప్రభృతులు చురుకుగా ఈ ఉత్సవాలు జరిపించి లక్షరూపాయల కార్యక్రమాలను ప్రారంభింపజేశారు.

కాశింకోట పంచాయతీ సమితిలోని 85 గ్రామాలలోని పంచాయతీ వార్షికోత్సవం సందర్భంలో గ్రామీణులు 60 వేల ఖర్చుకాగల 85 కార్యక్రమాలను శ్రమదానంతో ప్రారంభించారు. అధ్యక్షుడు శ్రీ మండపాటి రామచంద్రరాజు తిమ్మరాజు పేటలో 500 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ ఉత్సవం సందర్భంలో గ్రామాలన్నీ సుందరంగా అలంకరించారు. పూలతోరణాలు, సభలు, మొక్కలు నాటడం, ప్రారంభోత్సవాలు, శిలాన్యాసస్థాపనలు, వినోద కార్యక్రమాలు, రకరకాల పోటీలు అన్ని గ్రామాలలోను జరిగాయి

కవుతరం-నిడదవోలు

గుడివాడ తాలూకా కవుతరం గ్రామంలో పంచాయతీ రాజ్ వార్షికోత్సవ సందర్భంలో పంచాయితీ అధ్వర్యాన అధ్యక్షులు శ్రీ బొబ్బా ఈశ్వరావు, స్థానిక హైస్కూలుప్రధానోపాధ్యాయులు శ్రీ పి. వి. యస్. కృష్ణమూర్తి శ్రమదానోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించగా గ్రామస్థులు, పంచాయతీసభ్యులు, హైస్కూలు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినులు దానిలో పాల్గొన్నారు. ఒక్క రోడ్డుకు సైడ్ కాలువలను త్రవ్వారు. శ్రీ బొబ్బా ఆదినారాయణమూర్తి జాతీయ జెండాను ఎగురవేశారు. పిల్లలకు బలపాలు, మిఠాయి పంచారు. మేళతాళాలతో ఊరేగింపు జరిపారు.

పంచాయితీ రాజ్య ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో, నిడదవోలు హరిజన పేటనుంచి శింగవరం కాలనీ పుంతను, గ్రామస్థులు, పంచాయితీ సభ్యులు, పాఠశాల విద్యార్థులు కలసి శ్రమదానం చేసి మట్టిరోడ్డు వేశారు. పంచాయతీ అధ్యక్షులు శ్రీ భూపతి వెంకటరాజు వున్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దిరిశాల వెంకటరత్నం పర్యవేక్షణక్రింద ఉత్సాహంతో ఈ రోడ్డును అయిదు రోజుల్లో పూర్తిచేశారు

నిడదవోలుసీవారు సమిశ్రగూడెం గ్రామస్థులు, నిడదవోలు పంచాయితీ సమితి కార్యాలయ సిబ్బందికి నివాస గృహాలు కట్టేని తిమింసుమారు రు 30,000 లు ఖరీదు చేయగల 5 ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చారు దీనిని పంచాయితీ సమితివారు అంగీకరించారు.

మార్కెట్ ధరలు

తాడేపల్లిగూడెం మార్కెట్

తాడేపల్లిగూడెం, నవంబరు 6.
ధాన్యం బియ్యం ధరలు నేడీ విధంగా వున్నవి.

ధరలు	ధాన్యం 166 పౌన్లు
బసంగి	రూ. 21-50 22-00
అక్కుళ్లు	27-50
సన్నకృష్ణ కౌటుకలు	29-25 29-50
కిడిచి సాంబాలు	31-50
బంగారుతీగలు	28-00 29-00
పచ్చిబియ్యం	164 పౌన్లు
అక్కుళ్లు	42-87
సన్నకృష్ణకౌటుకలు	45-00
ఎగుమతి ధరలు	పచ్చిబియ్యం (164 పౌన్లు సంచితో సహా)
బసంగి	38-50
అక్కుళ్ళు	44-50
సన్నకృష్ణకౌటుకలు	46-50
కిచిడి సాంబాలు	48-00
బంగారుతీగెలు	45-75
	ఉప్పుడు బియ్యం
బసంగి	38-00 38-75
బుడమ	36-00 37-00
సన్నాలు	35-00 35-50

(స్వ వి)

హైదరాబాద్

హైదరాబాగు, నవంబరు 8:
శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మానియా కంజ్, హైదరాబాదు.

1 సన్నబియ్యం	64/74 00
2 దొడ్డుబియ్యం	50.85/53 50
3 అక్కుళ్ళు బియ్యం	58/61
4 నంబరు 19 బియ్యం	54/60 00
5 గొట్టిబియ్యం	51.50
6 నెం. 24 బియ్యం	60/67
7 ఎస్. కె. బియ్యం	64 50/66
8 కుసుమబియ్యం	60/61
9 కె 12 బియ్యం	62 50/64 20
10 ఢిల్లీ భోగాలుబియ్యం	61/62
11 తెల్లజొన్నలు	44 64/47.75
12 చాప్తాజొన్నలు	47/44.50
13 పచ్చిజొన్నలు	36.25
14 పసుపు	100/105
15 కందులు	44 00/48.50
16 ఎర్రకందులు	36 00/44 25
17 పెసలు	44.50/45.55
18 మినుములు	43/46.25
19. లంకెలు	
20 శెనగలు	46/47
21 ఉలవలు	
22 బెల్లము	29/45
23 మిర్చి	150/230
24 చింతపండు	55/102
25 ఉల్లిగడ్డ	22/25.50
26 గోధుమలు	61.50/67
27 ఎర్రగోధుమలు	53/54
28 మక్కగోధుమలు	
29 కుసుమలు	66.00/67.25
30 నువ్వులు	100/120
31 ఇలాతివలుకు చిన్నవి	
32 ఇలాతిపప్పు పెద్దపప్పు	
33 ఆముదాలు	62/50
34 పత్తిగింజలు	33/35 75
35 నూనె	19 00/19 50
36 పెద్ద కందిపప్పు	68 75/71.50
37 చిన్న కందిపప్పు	58.05/60 75
38 మినప్పప్పు	63 40/64.30
39 పెసరపప్పు	60 75/63.40
40 శెనగపప్పు	53 60/55.35
41 సీతశెనగపప్పు	58.60
42 లంకపప్పు	87.75/89.30
43 ధనియాలు	116/119
44 ఇలాతికాయ	5 2/64

బంగారు మార్కెట్

శ్రీ హైదరాబాదు, నవంబరు 8, సముద్రాల రాఘవులుగారిచంద్రయ్య వెండి బంగారాంవర్తకులు సిద్దయాంబర్ బజార్, హైదరాబాదు. ఫోన్ నెంబరు 4890.

1. బంగారం	175 00
2. అశోకచీపు	155 25
3 సవరను	88 00
4. వెండి 100 తులాలు	225 00
5. చిల్లర తులం	2.28

మద్రాసు

మద్రాసు, నవంబరు 8:

సవరను -	
(8 గ్రామ్‌లు)	రు. 91-00
మైసూరు బంగారం	
(10 గ్రామ్‌లు)	రు. 117-50
మూసా బంగారం	
(10 గ్రామ్‌లు)	రు. 115-55
వెండి దిమ్మెలు రేటు	
(1 కిలోగ్రామ్)	రు. 199.75
వెండి చిల్లరధర	
(10 గ్రామ్‌లు)	రు. 2-06
వేరుశనగ నూనె	
(226 86 కిలోగ్రామ్‌లు)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా	
ఎక్స్ పెల్లర్ 8% యస్. యస్. ఎ. రేటు	రూ. 425
ఆముదం	
(226 80 కిలోగ్రామ్)	
తిరుపత్తూరు	330
వేరుశనగపప్పు	
(240.86 కిలోగ్రామ్)	
మొదటిరకం ఎండాకాలపు కొత్తపంట	260
(16 5 కిలోగ్రామ్)	
క్విలన్ యం. యస్.	రూ 45-50
ఆరోన్	రూ 44-50
గాజా	రూ 44-50
మిరపకాయలు (1 కిలోగ్రామ్)	2-65

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, నవంబరు 7:

ప్రారంభపు ధర	31.73
ముగింపు ధర	31 68

న్యూయార్కు కాటన్ మార్కెట్ 8-వ తేదీ సెలవు

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబరు 8:

వెండి రెడి	రు. 196-60
బంగారం రెడి	రు. 115-30
సవరన్	రు. 90-00

అమెరికా రష్యాల వైఖరిపై బర్మావిమర్శ

ఐక్యరాజ్యసమితి, నవంబరు 2 అగ్రరాజ్యాలు ఒకరిని చూసి ఇంకొకరు బెదురుతూవుండే ధోరణి ముందు అంతరించాలని బర్మా ప్రతినిధి శ్రీ థాంట్ ఇవ్వాళ అన్నారు.

దొంగనోటు ముద్రణ కేసు:

బ్లాక్ మేకర్‌కై అన్వేషణ: ఆర్టిసు శంకర్ పిళ్లై సాక్ష్యం

మద్రాసు, నవంబర్ 5: ఇవాళ తొమ్మిదవ రాజధాని మాజిస్ట్రేటు శ్రీ డి. తిన్నాయిరన్ ముందు శ్రీ శంకరన్ పిళ్లై బ్లాక్ మేకర్ కోసం జరిగిన కృషిని వివరించారు.

ప్రాసిక్యూషన్ తరఫున ఏడవ సాక్షిగా సాక్ష్యమిస్తూ శ్రీ పిళ్ళై ఇలా చెప్పారు. "1958 ప్రారంభంలో మణి ఒకరోజున వచ్చి ప్రాసెస్ స్టూడియో పెట్టదలచినట్లు, అందుకు ఒక బ్లాక్ లు చేసేవాడు కావాలని చెప్పాడు వారము రోజులయిన తరువాత మణి, బాలసుందరం కలిసివచ్చారు. బాలసుందరం బ్లాక్ మేకర్ గూర్చి నన్ను అడిగాడు మిల్లు యజమాని కృష్ణన్ పైనేటు కార్యదర్శిగా బాలసుందరంను నాకు మణి పరిచయం చేశాడు. కృష్ణన్ దొంగ నోట్లను ముద్రించదలచారని, అందుకు ఒక బ్లాక్ మేకర్ ను చూసిపెట్టమని బాలసుందరం చెప్పాడు. ఇందులో చిక్కులు చాలా వున్నాయని, ఆ పని చేయనని చెప్పాను. నీవు ఏమీ చేయనవసరం లేదు. బ్లాక్ లు చేసేవానిని చూపిస్తే చాలునని బాలసుందరం అన్నాడు. అప్పుడు మణి కూడా వున్నాడు. నాకు నా వ్యాపారం చేసుకు నేందుకు మంచిచోటు చూపిస్తామని, పెట్టుబడి సమకూరుస్తామని చెప్పాడు మణి, బాలసుందరం ఆ రోజునే మళ్లా వచ్చి రూ. 25 లు చేతిలో పెట్టి పోయారు. ముగ్గురం కలిసి ఆ రోజునే త్రివేండ్రము వెళ్ళి హోటల్లో దిగాము. మణి, బాలసుందరం కేప్ కొమరిన్‌కు వెళ్లారు. నేను బాక్‌లు తయారుచేసే వానికోసము వెతకటం ప్రారంభించాను మణి, బాలసుందరం తిరిగి వచ్చాక ఎవరూకుదరలేదని చెప్పాను కొచ్చిన్‌లో వేలుపిళ్ళై అనేవాడు వున్నాడని, వానిని కుదుర్చుకోవచ్చునని చెప్పాను మర్నాడు బస్సులో అంతా కలిసి కొచ్చిన్ వెళ్లాం వేలుపిళ్ళైని మణికి, బాలసుందరమునకు పరిచయం చేశాను. కోయంబత్తూరు వచ్చి మణిని, బాలసుందరాన్ని కలుసుకుంటానని వేలుపిళ్ళై చెప్పాడు. ఖర్చుల క్రింద బాలసుందరం వేలుపిళ్ళైకి కొంతి పైకము ఇచ్చాడు. ఆ తరువాత నేను, మణి, బాలసుందరం కోయంబత్తూరుకు తిరిగివచ్చాము. మళ్లా వేలుపిళ్లైను కోయంబత్తూరులో చూడలేదు. వారము రోజులు తరువాత బాలసుందరం కలిసి, వేలుపిళ్లై 25 వేలు తీసుకొని వెళ్లిపోయాడని చెప్పాడు.

ఆ తరువాత రేవతి స్టూడియోలో నారాయణస్వామి ఆ పని కలిశాడు. మణి కూడా అక్కడే వున్నాడు. నారాయణస్వామి బ్లాకులు చక్కగా చేస్తాడని మణి చెప్పాడు. వారం రోజుల తరువాత మూడవ ముద్దాయి నారాయణస్వామి కనిపించగా ఏమి చేస్తున్నావని అడిగాను. కృష్ణన్ బంగళాలో వంద రూపాయల దొంగనోట్లు తయారు చేయుటకు బ్లాకులుచేస్తున్నట్లు చెప్పాడు.

1960 మార్చిలో రాము అనేవాడు నాదుకాణానికి వచ్చి తనవద్ద దొంగ నోట్లు వున్నాయని చెప్పాడు. ఒక వందరూపాయల నోటును నాకు ఇచ్చాడు. మళ్లా మర్నాడు వచ్చి రాము ఇంకో 6 నోట్లు అల్లాంటివి ఇచ్చాడు. నోట్లపైన రామారావు సంతకము, హెచ్-19 నంబరు వున్నాయి. నావద్ద వున్న ఏడు నోట్లలో అయిదింటిని చేపలు అమ్మే కుంజలి అనే దానికి ఇచ్చి రు. 200 తీసుకొని రాముకు ఇచ్చాను. కట్టెలు అమ్మేవాడొకడు కుంజలిని నాకు పరిచయం చేశాడు. ఇంకొకరు కావాలంటే కుంజలికి ఇచ్చిన అయిదు నోట్లలో ఒకనోటును వాపసు తీసుకున్నాను దీనితో కూడా నావద్ద మూడునోట్లు వున్నాయి. మారుస్తానని చెప్పినందున వీనిని బైలి అనే వానికి ఇచ్చాను. తరువాత బైలిగాని, రాముగాని కనబడలేగు

ఒకటవ ముద్దాయి తరఫు న్యాయవాది శ్రీ ఆర్. గోపాలకృష్ణ అయ్యర్ క్రాసు పరీక్షలో శ్రీ శంకరన్‌పిళ్లై ఇంకా ఇల్లా చెప్పాడు: "రాముతో కలుసుకొనక పూర్వము ఈ వ్యవహారంలో నాకేమీ సంబంధము లేదు దొంగనోట్ల ముద్రణ గూర్చి నాకేమీ తెలియదు. ఫోటోగ్రాఫర్లు యన్ ఎస్. బ్రదర్సును, వేలుపిళ్లైని 15 సంవత్సరాలనుంచి యెరుసున్నాను. నాకు వ్యాపారము చేసుకొనుటకు మంచి చోటుగాని, పెట్టుబడిగాని ఇవ్వలేదు. ఈ సంగతిని నేను అధికార్లకుగాని, పోలీసులకుగాని తెలియజేయలేదు."

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు - ఉ॥ 7; మ॥ 1-50, సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8, మ

నవంబరు 5-న ప్రధాని నెహ్రూ పారిశ్రామిక, శాస్త్రపరిశోధకుల సంస్థ పాలకవర్గం సభలో ప్రసంగించారు.

భారత్ గ్రామం ఆక్రమణ

పాకిస్తానీల దుండగం

జమ్మూ, నవంబరు 7: సాయుధులయిన పాకిస్తానీలు కొందరు గత నురువారంనాడు యుద్ధ విరమణ హద్దును అతిక్రమించి భారత ప్రాంతం లోనికి వచ్చి, ఒక గ్రామాన్ని ఆక్రమించుకొన్నట్లు తెలియవచ్చింది.

ఆ రోజు అర్ధరాత్రివేళ వారీ పని చేశారట. అయితే భారత సరిహద్దు పోలీసుదళాన్ని చూడటంతోటే కాలికి బుద్ధి చెప్పటం ప్రారంభించారట. వారిలో కొందరు తుపాకులనుకూడా వేల్చారట. భారత పోలీసులు ఎదురుకాల్పులు జరపకుండానే వారిలో ఇద్దరిని పట్టుకోగలిగారట. మిగతా వారు పారిపోయారట. పట్టుబడిన ఆ యిద్దరు పాకిస్తానీలనూ దరిమిలాను కాశ్మీర్ రాష్ట్ర పోలీసులకు అప్పగించారు.

పూంచ్ ప్రాంతంలోని ఆ గ్రామంలో కొంతకాలంగా, జనులెవ్వరూ నివసించటం లేదని తెలిసింది.

తూర్పు పాకిస్తాన్లో ఉప్పెనవల్ల వందలాది కోట్ల ఆస్తి నష్టం

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అమలు కార్యక్రమం బంద్: మంత్రి వివరణ

ఢాక్కా, నవంబర్ 7: ఇటీవల తూర్పు పాకిస్తాన్‌ని ఉప్పెనలూ, తుఫానులూ కొన్ని వందల కోట్ల రూపాయలు నష్టం సంభవించి ఉంటుందని దెబ్బ తిన్న ప్రాంతాలు పర్యటించి చిటగాంగ్ చేరిన పాకిస్తాన్ జలీయ వ్యవహారాల మంత్రి నేడు వెల్లడించారు.

తీరాన ఉన్న పంటలన్నీ సముద్రపు పొంగువల్ల నాశనమయ్యాయనీ, వ్యవసాయ యోగ్యమైన భూములు అన్నీ నాశనమైపోయాయనీ ఆయన అన్నారు.

తూర్పు బెంగాల్ రైల్వే లైనుకు దాదాపు 20 లక్షల రూపాయల నష్టం సంభవించి ఉంటుందని అంచనా వేయబడింది. చిటగాంగ్ రైల్వే కాలనీలోనే రెండు వందల ఇటీకె గృహాలూ, 700 రేకు కప్పుల ఇండ్లూ నాశనమయినాయి. చిటగాంగ్ సమీపంలో ఉన్న పహాతలీ రైల్వే కర్మాగారం చాలా వరకూ నాశనమైంది.

తుఫాను సంక్షుభిత ప్రదేశాలను పునరుద్ధరించే కార్యక్రమం సైనికులకు అప్పచెప్పవచ్చునని గవర్నర్ శ్రీ అజామ్‌ఖాన్ సూచించారు.

తుఫానువల్ల దేశంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అమలు జరుగటం నిలిచిపోవలసి ఆయన అన్నారు.

తుఫానువల్ల సృష్టించబడిన పరిస్థితిని స్వీకరించడానికి వాడుకోవాలని చూస్తున్న వర్తకులను గవర్నర్ తీవ్రంగా హెచ్చరించారు.

"ఒక్క బ్లాక్ మార్కెట్ దారుడు కనిపించినా సరే అతణ్ణి అతడి కుటుంబంతో సహా నీరూ ఉప్పూకూడా దొరకని ప్రదేశానికి పంపివేస్తాను" అని గవర్నర్ అన్నారు.

"ఎవరయినా కృత్రిమంగా వస్తువుల కొరతిని సృష్టిస్తూ వుంటే అలాంటివాడి ఇంటికి వెళ్ళి ప్రజలు ఆ వ్యక్తిని చీల్చి పారవేసేటట్లు చూస్తాను." అని గవర్నర్ అన్నారు.

తుఫాను సంక్షుభిత ప్రదేశాలను దర్శించి గవర్నర్ రాజధానికి తిరిగి వచ్చారు. ఈప్రదేశాలను దర్శించి తిరిగి వచ్చిన పాకిస్తాన్ న్యాయశాఖ మంత్రి శ్రీ మహమ్మద్ ఇబ్రహీం సంక్షుభిత ప్రదేశాలకు ప్రత్యేక పాలనాయంత్రాంగాన్ని నియమించాలని సూచించారు.

200 కోట్లు ఖర్చు

కరాచీ, నవంబరు 7. ఇటీవల తూర్పు పాకిస్తాన్‌లో చెలరేగిన తుఫాను, ఉప్పెనలవల్ల నష్టపోయిన ప్రాంతాలను పూర్వస్థితికి తీసుకురావాలంటే, అంగుళకనీసం రూ 200 కోట్లయినా ఖర్చవుతుందని నేడు అధికార ప్రకటన జరిగింది.

తుఫానువల్ల చిటగాంగ్‌లో ఒక్క పరిశ్రమకూడా సరైనస్థితిలో లేదని శ్రీ అబ్దుల్ కసీంఖాన్ తెలియజేశారు. సనికిరాకుండాపోయిన ప్రాంతాలను తిరిగి వాసయోగ్యం చేయటానికి తగు శీఘ్రచర్యలను ప్రభుత్వం (తూర్పు పాకిస్తాన్) పరిశీలిస్తున్నది.

ఈ సమయంలో కృత్రిమదుర్భిక్షాన్ని ప్రారంభించాలనుకునే వ్యాపారస్థులను గవర్నర్ తీవ్రంగా హెచ్చరించారు.

తుఫాను, ఉప్పెనవల్ల తూర్పు బెంగాల్ రైల్వేకు రూ 0 లక్షలు నష్టం వాటిల్లిందని శ్రీ జకీర్ హుస్సేన్ అన్నారు.

"వ్యక్తి స్వాతంత్ర్యం, వ్యాపార స్వేచ్ఛలకు స్వతంత్ర పార్టీయే శరణ్యం"

కాంగ్రెస్‌ను ప్రతిపక్షంలోకి నెట్టి తమ పార్టీని గెల్పించాలని రాజాజీ విజ్ఞప్తి

ప్రభుత్వం మారనిదే విధానాలు పోవని హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 8: ఉత్పత్తి బాధ్యతలను ప్రభుత్వానికి వదిలిపెడితే కాగితాల కట్టలను, ఉత్తర ప్రత్యుత్తరాలను మాత్రమే అది ఉత్పత్తి చేయగలదని స్వతంత్రపార్టీ నాయకుడు రాజాజీ నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన బహిరంగ సభలో చెప్పారు. వర్తక వాణిజ్యాలలో ప్రభుత్వ జోక్యాన్ని ఆయన నిశితంగా విమర్శించారు. పైనుంచి ఆదేశాలు ఇవ్వడంతో నేడుత్పత్తి వ్యాపారం పెరుగగలదనే తప్ప అభిప్రాయంలో ప్రభుత్వం కలదన్నారు. ప్రభుత్వం ఆదేశాల ద్వారా కాక, ప్రజల తెలివితేటల వల్లనే వాణిజ్యాభివృద్ధి జరగగలదన్నారు.

జింఖానాక్లబ్బు మైదానంలో జరిగిన ఈ బహిరంగ సభకు ఉత్తర ప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. కె. డి. పాలీవాల్ అధ్యక్షత వహించారు. సోషలిజం స్థాపనలో కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీల భావధోరణిలో వ్యత్యాసం లేదంటూ, కాంగ్రెసు బానిసత్వంనుంచి దేశాన్ని తప్పించడంలో ప్రజలు తమ పార్టీకి సహాయపడాలని విజ్ఞప్తి చేశారు.

రాజాజీ, పాలీవాల్ కూడా ఈ సభలో శ్రీరంగా నాయకత్వాన్ని ప్రశంసిస్తూ, జోహార్లు అర్పించారు. ఆంధ్రలో నాయకత్వంఅంటే "కేసరులు" నాయకత్వమేనంటూ శ్రీ ప్రకాశం "నిజంగా కేసరి" అన్నారు.

రాజాజీ తన ప్రసంగంలో ప్రభుత్వ వాణిజ్యం, సహకార సేద్యం అమలులో కాంగ్రెసు ప్రభుత్వాల అసమర్థతవల్ల దేశం నిజంగా రక్షించబడిందన్నారు. కాంగ్రెసు తాను నిర్వహించగలిగిన దానికంటె హెచ్చు అధికారాలను స్వీకరించిందని, కాంగ్రెసులో వివాదాలు ప్రారంభమయ్యాయని, కంట్రోల్సు, ప్రభుత్వ వాణిజ్యం, పర్మిట్లువంటి విధానాలను విరమించడం ప్రారంభించారన్నారు. కాంగ్రెసు ప్రభుత్వాలకు ప్రజలమీద విశ్వాసం లేదని, బయటి వత్తిడి అవసరమనే భావంలో వారు కలరన్నారు.

ప్రజలచేత పనిచేయించి, దేశాభ్యుదయాన్ని సాధించే సహజ శక్తులు కొన్ని కలవని, కాని మన ప్రభుత్వం దురదృష్టవశాత్తు భూమిని దున్నడంలో కూడా సహకార సంఘాలను ప్రవేశపెట్టి, వ్యక్తిగతమైన కృషిని తిక్కువ చేయదలుస్తున్నదన్నారు. ఇలా ప్రభుత్వమే సేద్యాన్ని ప్రారంభిస్తే ఆ క్షణంటలు తప్పనిసరి, అప్పుడు కుటుంబ నియంత్రణ అవసరమే వుండదని వివరించారు. ప్రభుత్వం ఉత్పత్తి చేయగలిగేది "ఫైల్సు" మాత్రమే కాని తిండిగింజలు కాదన్నారు. ప్రభుత్వ వాణిజ్యం, పంచాయతీ రాజ్యంతో దేశం యావత్తు కాంగ్రెసుమయం కాగలదని, ప్రభుత్వ నిధులను పార్టీ స్వార్థానికి వినియోగించే అవకాశం పొందుతుందన్నారు.

స్వతంత్రపార్టీ విధానాలను రాజాజీ వివరిస్తూ కాంగ్రెసు ప్రభుత్వం ప్రభుత్వాధికారాలను పెంచదలుస్తున్నదని, దానివల్ల పరిస్థితులు విషమించగలవంటూ తన పార్టీ ప్రభుత్వాధికారాలను తగ్గించగలదని, ప్రజల అధికారాలను పెంచగలదని, వాడికంటార్లకు లాభించగల విధంగా వ్యాపార స్వేచ్ఛను ఒప్పగలదన్నారు.

జాతీయంచేసిన బస్సుసర్వీసులన్నీ నష్టంమీద నడుస్తున్నాయని, సరైన నిర్వహణలో లేవనికూడా రాజాజీ విమర్శించారు. రాజకీయపార్టీలకు కంపెనీలు విరాళాలు ఇవ్వకుండా నిషేధించాలన్న సూచనను కాంగ్రెసు నిరాకరిస్తున్నదన్నారు. స్తోమతనుబట్టి వర్తకులు, రైతులవద్ద జాబితాలు వారీగా కాంగ్రెసు కప్పం పుచ్చుకుంటున్నదన్నారు. వచ్చే ఎన్నికలలో స్వతంత్రపార్టీకి వోటు చేయాలని ప్రజలకు రాజాజీ విజ్ఞప్తిచేస్తూ కాంగ్రెసు అంటే "పెద్దభూతం" అని భ్రమించరాదని, అది కేవలం "కాగితంబొమ్మ"అని, అధికారాన్నుంచి దింపితే అది మామూలు వ్యక్తి కాగలదనికూడా అన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు గెలుపొందితే ఆ తరువాత దానిని తొలగించడం కష్టమని, అధికార వికేంద్రీకరణ పేరుతో పరిషత్తులు, సమితులద్వారా ప్రజలను అది ఆకట్టుకలదన్నారు. దేశంలోని ఇప్పటి పరిస్థితులు మార్పుచెందాలంటే 1962 ఎన్నికలలో కాంగ్రెసు అధికారాన్ని మార్చివేయాలని, కాంగ్రెసు మంచి ప్రతిపక్షం కాగలదని చివరకు రాజాజీ అన్నారు.

లాయర్ల కర్తవ్యం

విజయవాడ బార్ అసోసియేషన్‌లో రాజాజీ ప్రసంగిస్తూ లాయర్లు ప్రజా వ్యవహారాలలో చురుకుగా పాల్గొని దేశసేవ చేయాలన్నారు. ప్రజాజీవితంలో పాల్గొనడానికి వేదరికం అనేది వారికి అడ్డురాదని, కనకనే లాయర్లు ముందుకు వచ్చి శాసనాలమీద తగిన అభిప్రాయాలు చెప్పాలన్నారు. ఉత్తమ శాసనకు న్యాయశాస్త్ర జ్ఞానం కావాలంటూ లాయర్ల నిర్మాణాత్మకమైన విమర్శలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయలేదన్నారు. తమ ప్రయత్నాలు విఫలమైనాయని దాని నొక అవమానంగా లాయర్లు పరిగణించరాదని, ప్రభుత్వాల వల్ల వాతావరణం మెరుగుపడగలదని చెప్పారు. అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె. సత్యనారాయణ స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ రామారావు అభివందనాలు సమర్పించారు.

వ్యాపారుల సమస్యలు

స్థానిక వాణిజ్య మండలి సమావేశంలో రాజాజీ ప్రసంగిస్తూ అదనపు పన్నులవంటి సమస్యలను వర్తకులు కోర్టుల ద్వారానూ, తిదితిరంగానూ పరిష్కరించుకోవచ్చునని కాని సోషలిస్టు సమాజస్థాపన, ప్రభుత్వ వాణిజ్యం, పర్మిట్లు, లైసెన్సుల ద్వారా వ్యాపారం కంట్రోలువంటి ప్రభుత్వం అనుసరించే విధానాల పరిష్కారం సులభం కాదన్నారు. ఇందులో ప్రభుత్వానికి నిర్ణీతమైన విధానాలు కలవని, ప్రభుత్వం మార్పు చెందితేనే ఆ విధానాలు కూడా మారగలవంటూ రాజాజీ ఇలా అన్నారు:—

"మా మిడిసెట్టుచేత కొబ్బరికాయలు కాయించలేరు. కొబ్బరికాయలు కావాలంటే మా మిడిచెట్టును తీసివేసి, దాని స్థానే కొబ్బరిమొక్క నాటాలి"

ప్రభుత్వం పన్నుల విధానాన్ని, కంట్రోల్ వ్యవస్థను రాజాజీ విమర్శిస్తూ అన్ని అస్త్రులను స్వాధీనం చేసుకొని, వ్యాపారులను తిను బానిసలుగా చేయదలుస్తున్నారని, సోషలిజం అర్థం ఇదే నన్నారు. అలాగే రైతులను కూడా ప్రభుత్వం బానిసలుగా చేయదలుస్తున్నదని చెప్పారు. ఇలా అందరినీ కంట్రోలు చేయడానికి విశేషమైన అధికారాలను ప్రభుత్వం పొందుతున్నదన్నారు. నీతిగా వ్యాపారానికి పోటీ అవసరమని, కాని కాంగ్రెసు ప్రభుత్వం గుత్త వ్యాపార సంస్థలను పెంచి, కొందరికి లాభిం పజేస్తూ కొందరిని నష్టపరుస్తున్నదన్నారు. ఇలాంటి బాధలు లేకుండా అందరూ స్వేచ్ఛగా వ్యవహరించడానికి అవకాశాలు చూపడం స్వతంత్రపార్టీ లక్ష్యంగావుంది కనక అలాంటి మాపార్టీని బలపరచే ధైర్యం మీరు లేకపోతే, అది ఆత్మహత్యతో సమానం కాగలదు" అన్నారు. మండలి అధ్యక్షులు శ్రీ బమ్మిడి వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు. శ్రీ కె. భావనారాయణ అభివందనాలు తెలియజేశారు.

విద్యార్థుల కర్తవ్యం

ఆంధ్రలయోలా కాలేజీ విద్యార్థుల సభలో రాజాజీ మాట్లాడుతూ విద్యార్థులు రాజకీయపక్షాలలో చేరరాదంటూ వివిధపార్టీల సిద్ధాంతాలను అభిప్రాయ భేదాలను విద్యార్థులు అవగాహనం చేసుకోవాలని సలహా చెప్పారు. క్రమశిక్షణఅంటే కష్టపడి పనిచేయడం, దీక్ష అనే అర్థం కలదనిపని ఆటపాటలనేవి విద్యార్థుల అభివృద్ధికి ఉద్దేశించబడిన వన్నారు.

యువతీ యువకుల సహవిద్యను రాజాజీ వ్యతిరేకిస్తూ ఆడపిల్లలవల్ల మొగపిల్లలు చెడిపోగలరని మిశ్రమ కళాశాలలో బాలురకంటె బాలికలే శ్రద్ధగా చదవగలరని వారికి ఇతర ఆకర్షణలు వుండవని అన్నారు. కాలేజీలలో క్రమశిక్షణకు మంచి ఫలితాలను రాజాజీ ప్రశంసించారు. ప్రిన్సిపాల్ పాథర్డీ. గోల్డెన్ స్వాగతం చెప్పారు. విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ వి. కామేశం అభివందనాలు చెప్పారు.

ఫిలింస్ డివిజన్

వార్తా చిత్రముల ప్రదర్శనము

ఈ వారములో: పిల్లల పత్రిక నెం. 5, ఉజ్జయిని, సమాజీవన కళ, కుటుంబము పథకం, కాశ్మీరుకు వసంతాగమము (సి), నేటి భారత వార్తలు, నేటి తూర్పుగా పోతాను, దేవయొక్క గాథ.

సోమ, మంగళ, బుధ, గురువారములలో సా॥ 6 గంటలకు. పిల్లల థియేటరు (మౌంట్స్ రోడ్). ప్రవేశము: 25 న. పై. DA-60/503.

టెండరు నోటీసు

పత్తికొండ విశాల సహకార పరపతి సంఘం, P No. 149

ఈ క్రింద కనబరచిన పని చేయుటకు పిలువబడిన టెండర్లు క్రింద సంతకము చేసిన వారిచే 5-11-60 వ తేదీ నుండి 15-11-60 వ తేదీ ఉ॥ 11-30 గం॥ల వరకు తీసుకొనబడును. అదే రోజున ఆఫీసువందు సా॥ 3 గంటలకు టెండర్లు తెరువబడును.

పని పేరు: గోడౌను కట్టుట.

ఎస్టిమేటు మొత్తం రూ. 18,000/-

వెల్లించవలసిన ధరావత్తు రూ. 900/-

పని పద్ధతి ఆర్డరు యిచ్చినతరువాత 31-3-61 వ తేదీ లోపల పూర్తి చేయవలెను. తదితర విషయములు, టెండరు కండిషనులు, ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును. ఎస్టిమేటుయొక్క వివరములు ఆఫీసు పని చేయు కాలములో చూచుకొనవచ్చును.

(సం) బి. సింహాచలం,
కార్యదర్శి, పత్తికొండ విశాలసహకార పరపతి సంఘం, కర్నూలుజిల్లా.

కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదం

మైసూరు, మహారాష్ట్రవాదనకు కర్నూలు జిల్లా పరిషత్తు ఖండన

కర్నూలు, నవంబరు 7: కృష్ణా, గోదావరి నదీ జలాలను కొత్తగా పంపిణీచేయాలంటూ మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న వాదనపట్ల కర్నూలుజిల్లా పరిషత్తు, కర్నూలుజిల్లా కాంగ్రెసు కార్యవర్గం తీవ్రమైన ఆందోళనను వ్యక్తంచేశారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఖరిని పూర్తిగా సమర్థించాయి. ఈ విషయాన్ని తిరగదోడరాదని కేంద్రాన్ని అభ్యర్థించాయి.

శ్రీశైలం ప్రాజెక్టును తృతీయ ప్రణాళిక ప్రథమ దశలోనే ప్రారంభించాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను కోరుతూ జిల్లా కాంగ్రెసు కార్యవర్గం మరొక తీర్మానం చేసింది.

జిల్లా పరిషత్తు సమావేశంలో శ్రీ డి వి. సుబ్బారాశాస్త్రి (ఎం. ఎల్. సి) ప్రసంగిస్తూ నదీజలాల విషయంలో కేంద్రం వద్దకు కర్నూలుజిల్లా ప్రముఖులతో ఒక రాయబారాన్ని పంపించాలన్నారు. కృష్ణా గోదావరి నదీజలాల పునర్వర్టీ కరణవల్ల కర్నూలు జిల్లాకు నష్టం రాగలదన్నారు. గతంలో మిత్రవాంచాలు ఆంధ్రులకు చేసిన అన్యాయాలను ఈ సందర్భంలో గుర్తుంచుకోవాలని, ఎలాంటి సంఘాలు నియామకానికి అంగీకరించరాదని చెప్పారు.

జిల్లా పరిషత్తు సమావేశం శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముందుగా శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి (ఎం. ఎల్. సి)ని ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జిల్లా పరిషత్తు ఉద్యోగులకు 50-60 గృహాల నిర్మాణానికి నిశ్చయించారు.

కర్నూలు-కడప కాల్వనీటిని రెండవ పంటకు సప్లయి చేయాలని ఆళ్లగడ్డ సమితి అధ్యక్షులు డాక్టర్ పి. పుల్లారెడ్డి చెప్పారు.

తిరుపతి దేవస్థానం

అధ్యక్షులుగా శ్రీ పైడి నరసింహప్పారావు ఎన్నిక

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ నవంబరు 8: శ్రీ పైడి నరసింహప్పారావు నిన్నను తిరుపతి దేవస్థానము సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడారు. దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ పి. బసిరెడ్డి, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ తప్పమిగతా సభ్యులందరు హాజరయ్యారు.

శ్రీ పైడి నరసింహప్పారావు పేరును అధ్యక్షుపదవికి శ్రీ బి. జి. యం. ఎ. నరసింగరావు ప్రతిపాదించారు. శ్రీ మాధవరెడ్డి బలపర్చారు. వేరే ప్రతిపాదన లేనందున శ్రీ అప్పారావుపు కగ్రీవముగా ఎన్నికైనట్లు కమిషనర్ ప్రకటించారు.

శ్రీ అప్పారావు అధ్యక్షులుగా ఎన్నికైనందుకు శ్రీ బి. జి. యం. ఎ. నరసింగరావు, కె. ఆర్. కృష్ణయ్యశెట్టి సి. మాధవరెడ్డి అభినందిస్తూ ప్రసంగించారు.

కమిషనర్ శ్రీ లక్ష్మయ్య మాట్లాడుతూ తిరుపతి దేవస్థానము నిధులను సద్వినియోగము చేయవలెనని హితవు ఇచ్చారు. 12 లక్షలు పెట్టి వెంకటేశ్వర స్వామికి శంఖు చక్రాలు చేయించిన దలవామనీ దానికి రుశి లక్షలు విలువచేసే వజ్రాలు రత్నాలు కొన్నామనీ అన్నారు.

దేవుని ఆదాయం ముందు యాత్రికుల వసతి సౌకర్యాలకు, తిరువాతి దేవునికి అభరణాదులకు, ఆపైన విద్య, వైద్యసౌకర్యాలకు వినియోగించాలని అన్నారు.

శ్రీ అప్పారావు వుచితరీతిన ప్రత్యుత్తరమిచ్చాక సభ ముగిసింది.

సింహళ నౌకాదళాధికారి ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, నవంబర్ 6: రాయల్ సిలోన్ నౌకాదళాధిపతి, రియర్ అడ్మిరల్ రాయిన్ డి మెల్ నేడు ఢిల్లీ వచ్చారు. ఈయన భారతదేశంలో పదిరోజులపాటు ఉంటారు.

బట్టల ధరల నిర్ణయానికి ఒక శాశ్వత ప్రాతిపదిక

టారిఫ్ కమీషన్ సూచించగలదని పారిశ్రామికులకు కనుంగో వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 7: ఇప్పుడు కావలసింది నూలుబట్టలకు కొద్దికాలంపాటు ధరలు నిర్ణయించటం మాత్రమేకాదనీ, అసలు అప్పుడప్పుడు ఈ ధరలు నిర్ణయించుతూ వుండటానికి ఒక ప్రాతిపదికను ఏర్పరుచుకోవటమనీ, అందుకనే ఈ విషయాన్ని టారిఫ్ కమీషన్ పరిశీలనకు నివేదించాలని వుద్దేశించటమయినదనీ కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో ఇవ్వాళ బట్టల మిల్లులవారికి తెలిపినట్లు తెలిసింది.

నూలుబట్టలకూ, నూలుకూ సరసమైన ధరలు నిర్ణయించే విషయాన్ని టారిఫ్ కమీషన్ పరిశీలనకు నివేదించాలని ప్రభుత్వం సంకల్పించిన సంగతి తెలిసిందే.

భారత బట్టల మిల్లుల ఫెడరేషన్ ప్రతినిధులు నేడు శ్రీ కనుంగోను కలుసుకొని ఈ విషయంగురించీ, బట్టలపరిశ్రమ ప్రస్తుత సమస్యలగురించీ ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు.

ధరని నిర్ణయానికి ప్రాతిపదికను సూచించే సందర్భంలో ఈ పరిశ్రమ పెట్టబడినీ, దీనికి వస్తున్న రాబడినీ, ఉత్పత్తికీ, పంపిణీకి అవుతున్న ఖర్చులను అన్నిటినీ టారిఫ్ కమీషన్ దృష్టిలో పెట్టుకొంటుందని మంత్రి అన్నారట.

ఇటీవల బట్టలపై ధరలు ముద్రించే పద్ధతిని అమలులో పెట్టటంవల్ల ధరలు తగ్గాయనీ, చాలా మిల్లులు ఈ పద్ధతి ప్రకారం చేస్తున్నాయనీ, ధరలు పెరిగిపోకుండా నిలవరించవచ్చుననే ధైర్యం ఇప్పుడు పరిశ్రమకు కలిగిందనీ ఫెడరేషన్ ప్రతినిధులు అన్నారట.

నొప్పిలేని కొత్త విధానమున విజ్ఞానం మూలవ్యాధి మొలలను అణచును

మాస్పే బొసరపదార్థమును కనిపెట్టినది, అది మూలవ్యాధి మొలల దురద, మంట, నొప్పిని నివారించి వాటిని అణచివేయును

న్యూయార్కు. ఎన్. వై. (స్పెషల్) — విజ్ఞానం, ప్రప్రథమంగా మాస్పే కొత్త బొసరపదార్థమును కనిపెట్టినది. అది నొప్పి లేని కొత్త విధానమున మూలవ్యాధి మొలలనొప్పి, దురద, మంటను నివారించి వాటిని అణచి వేయునట్టి ఆశ్చర్యకరమైన శక్తిని గలిగియున్నది. పెద్దగా నొప్పి పోవుచూ, పూర్తిగా అణగిపోవుచున్నవి, అనిరోగులు తెలిపియున్నారు అన్నిటికంటె ఆశ్చర్యం ఏమనగా — "మూలవ్యాధి, బాధాకరమైన పనస్యగాకుండా పోయినది!" అనే ఆశ్చర్యకరమైన వార్తాంశమును బాధితులైన రోగులు తెలిపియున్నారు ఈ రోగంలో చాలామంది వివిధ నికుందున్న మూలవ్యాధి పీడితులైన వారుండిరి. కొండకికి 10.20 ఏళ్లనుంచి నివసిస్తున్నవి

ఈ రహస్యం మాస్పే కొత్త బొసర పదార్థము (ఇయు-డైన)-* లోక ప్రసిద్ధయిన రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌చేత కనిపెట్టి బడినది.

ఈ బొసరపదార్థము ఇప్పుడు భారత దేశంలో మీ కెమిస్టుంవద్ద ప్రసరేషన్ హెచ్* అనేపేరుతో అయింట్ మెంట్ రూపమున దొరకుచున్నది.

(Adv.) ఆల్ఫ్రెడ్ మార్కు





స్టాకిస్టులు: (1) షాహి ఫార్మసీ, 182, హైరోడ్, మద్రాస్-5. (2) యూసఫ్‌ఖాన్ & కంపెనీ, 8/82, జోన్సన్ స్ట్రీట్, మద్రాసు. (3) ఎం.ఆర్. స్టోర్స్, 16, లాంగ్ బజార్రు, వేలూరు. (4) హాజీ అహమద్ ఉస్మాన్ & సన్సు, బజార్ రోడ్, కొచ్చిన్.



గంటల పంచాంగం

శార్వరినామ సం॥ కార్తీక మాస షష్ఠి 1960 సం॥ నవంబర్ 9 బుధవారము
బు॥ షష్ఠి రా. 8.29 పునర్వసు రా. 9.40
వర్జ్యం హ 8-9 బ 9-57 తు.
బు॥ సప్తమి నవంబర్ 10 గురువారము
గు॥ సప్తమి తె. 6.5 పుష్యమి రా. 12.43
వర్జ్యం ఉ. 6-41 బ 8-29 తు.

ఆంధ్రపత్రిక

ఒకరోజుకు మునుపటిది
పరకక్ష తుచ్ఛితము తన మనుమలు కను రా
కొలంకు పని చేయుచుటకి
సహకారులను పరకుటుంబీకులను పెట్టి.
(మహాకావ్యము)

శార్వరినామ సం॥ కార్తీక మాస షష్ఠి
బుధవారం

సహకార సప్తాహం

దేశంలో సహకారోద్యమ వ్యాప్తికి, ప్రజలలో ఆ ఉద్యమం అంటే ఏమిటో తెలియజెప్పడానికి, ఆర్థిక రంగంలో ఈ సహకారరంగాన్ని ఒక శక్తిగా రూపు దాల్చించడానికి అనువైన వాతావరణాన్ని నిర్మించడానికి, ఇప్పుడు సహకార వారోత్సవాలు అంటూ ప్రారంభం చేశారు. ఈ నెల 5వ తేదీ నుంచి ఇవి జరుగుతున్నాయి. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్రసహకార మంత్రి ప్రభృతులు తమ సందేశాలను గూడా విడుదల చేశారు. ఈ సహకారోద్యమం దాదాపు 200 సంవత్సరాల క్రితమైనా, అది ఏదో కొత్త పైపైనట్లు రూపొందించడం ఒకవంగా పెట్టుకున్నవాళ్లు గూడా ఇంగలో వున్నారు. ఇప్పుడు, సహకార వ్యవసాయం, సహకార సేవాసంస్థలు మొదలైన వాటిమీద మోజు అంటూ రాజకీయంగా కొన్ని వర్గాలలో ప్రబలుతున్నది. వీరి అందరి భావాలను వింటున్న జనానికి, అసలు సహకార ఉద్యమం అంటే ఏమిటో అర్థం కాక, ఇది రాజకీయాలలో ఒక భాగంగా, ఒక తంత్రంగా మాత్రం అర్థం అవుతున్నది.

సహకారోద్యమంగాని, సహకారధర్మ సూత్రాలుగాని పనికి మాలినవని ఎవ్వరూ అనరు. అయితే, ఏ ధర్మంగాని, ఏ సూత్రంగాని, ప్రయోగంలో రాటుతేలినప్పుడు దాని ఉపయోగం కన్పిస్తుంది. పైగా ప్రతి ధర్మము, ప్రతిసూత్రము, రెండు అంచులా కత్తివంటి పని చేస్తూ వుంటుంది. ఎంతో మంచిది అయిన ఒక ధర్మం అనారణంలో వచ్చిన లోపాలవల్ల చెడ్డదిగా పరిణమించవచ్చు. ప్రజా ఏకమత్యాన్ని, సంఘీభావాన్ని పెంపొందించగలదు అనుకున్న ఒక ఉద్యమం, ఆచరణలో తోచే విశ్రీకరాలవల్ల అలక్ష్యాలను సాధించలేక పోవచ్చు. ఇప్పుడు ఈ సహకారోద్యమం చరిత్ర తమ దేశంలో ఎట్లా సాగుతున్నదో పరిశీలిస్తే, ఈ విషయంలోని రెండు లక్షణాలు ద్యోతకం అవుతాయి. ఈ సహకార సంఘాలు గ్రామాలను గూడా రాజకీయాలతో, రాజకీయ తంత్రాలతో కలుషితం చేయడానికి తప్ప మరి ఇంకో అంశానికి పనికివస్తున్నట్లు కన్పించడంలేదు. పైగా ఏ గొడ్డుమంది పలుకుబడిగలవాళ్లకో తప్ప, నక్కిన జనబాహుళ్యానికి వీని వల్ల ప్రయోజనము కన్పించదు. గ్రామాలలో సంఘాయతీలు, సహకార సంఘాలు, మనుష్యులలోని ఉన్నతిశక్తులను ఉద్దీపన చేయడానికిబదులు, తద్విరుద్ధమైన శక్తులను రెచ్చగొడుతున్నాయి.

దీనికి కారణం ఏమిటి? కనుక ఈ సహకారపద్ధతిని అమలు జరపడంలో చేస్తున్న లోపాలు కాక ఇందుకు వేరే కారణాలు ఏమైనా వున్నాయా? గ్రామాలలో కులాలు, ఆకులాకులు రాజకీయాలు, ఆ రాజకీయాలలో ఈ వున్నత సిద్ధాంతాలు నలిగిపోవడము తప్ప మరి ఇంకొకటి జరగడం లేదు. పైగా, ఇందులో ప్రజలంతనం (పన్నుల రూపేణా వసూలు చేసింది) ఎంతగా దుర్వినియోగ అయిపోతున్నదీగూడా గమనిస్తున్నవారు కన్పించరు. అధికారులు వున్నారంటే, ఈ ధనం సంగతి పట్టించుకోరు. సాలుకు 100 కోట్ల పైచిలుకు సహకార సంస్థల ద్వారా అప్పులుగా ఇవ్వబడుతున్నారంటే, ఇందులో ఎంత సద్వినియోగం అవుతున్నది? ఇచ్చిన అప్పులలో ఎంతభాగం తిరిగి వసూలు అవుతున్నది? అసలు అవసరం లేనివారికి ఇందులో ఎంత ముట్టుతున్నది? ఈ విషయాలను పట్టించుకుంటున్నవారే ఇంత వరకు కన్పించడం లేదు.

ఇక ఇప్పుడు ఈ అన్ని విషయాలను పట్టించుకోవలసిన అంటున్నారు. కాని పట్టించుకొని, పైతులకుగాని, ఇంకా ఇతరులకుగాని, కల్లో పరపతి అవసరాలను ఈ ఉద్యమం ఏమన్నా తీర్చగలదా? అధికారులే ఈ విషయాన్ని అంగీకరిస్తున్నారు. కక్కడ పైతుజనం పరపతి అవసరాలలోనే, ఈ ఉద్యమంవల్ల 8% అవసరాలు గూడా తీరడం లేదు. ఇది ఇంత యోగ్యంగా వుండగా, సహకార వ్యవసాయం అంటూ ఒకటి తలపెట్టారు. దీనివేరు మీదుగా గూడా అప్పుల రూపేణా ప్రజల డబ్బును, వాళ్లకి వీళ్లకి పంచుతారు. ఈ డబ్బు పక్షపాత రహితంగా, మంజూరు అయ్యే అవకాశం ఏమన్నా వుంటుందా అంటే, అది అనుమానాస్పదమనే, ఇంతవరకు గడించుకున్న అనుభవంవల్ల తేలుతున్నది. ఇప్పటినుంచి ఈ అనుభవం మారవచ్చునుగదా అనవచ్చు. కాని మన దేశంలో సిద్ధాంతాల దారి సిద్ధాంతాలది, ఆచరణ దారి ఆచరణదిగా వుంటున్నది. అందువల్ల ఈ మార్పు ఇప్పుడప్పుడే సాధ్యం కాదేమోనని పిస్తుంది.

ఈ ఉద్యమంలో కావలసిన మార్పులు రాకుండా సహకార వ్యవసాయం మొదలైన పద్ధతులకుదిగితే, అవి ఎటువంటివి కాలకూటాలు అవుతాయో అనే మాథయం. నడకు అంచనికి అందుబాటు అయ్యేంతకు వీలుగా ప్రవేశపడుతున్న లైసెన్సు పద్ధతులు, పర్మిటుపద్ధతులు ఎట్లా పరిణమిస్తున్నాయో ఒకవోట అవినీతికి, ఇంకోవోట గుర్తివ్యాపారానికి ఇవి ఆలవాలం అయిపోయినాయి. అట్లాగే ఇక్కడ జరగదన్న నమ్మకం ఏమిటి?

అసలు ఇటువంటి ఉద్యమం ప్రజలలోంచి పుట్టకు రావాలి. ప్రజలు తమ అవసరాలను గ్రహించి, తమ కష్టాలను అర్థం చేసుకొని, ఇటువంటి ఏర్పాట్లు చేసుకోవాలి. అప్పుడు వారికి ప్రభుత్వం సహాయం చేయడానికి పూనుకోవడంలో అర్థం వుంటుంది. అట్లాగాక, ప్రజలకు దీనినిగూర్చి ఏమీ తెలియక, వాళ్లకి తెలిసినదానిని పాగనీయక, ఒక క్రొత్త విషయాన్ని పైనుంచి తెచ్చిపెడితే అది ఎప్పుడూ కుక్కమూతిపింటెలవే కాస్తుంది. ఇది కొన్ని యుగాలుగా ప్రపంచం యొక్క అనుభవం. కడు సున్నితమైన ఈ విషయాన్ని ఇప్పుడు ఈ సహకారవారోత్సవసందర్భంలో ప్రజలు జాగ్రత్తగా ఆలోచించుకోవలసివున్నది.

నిరశనదీక్ష పూనిన కార్మికుని అరెస్టు

ఆత్మహత్యాయోచన

హైదరాబాద్, నవంబర్ 8: కార్మికుల కోర్కెలను నెరవేర్చవందుకు అనుమతిగా అక్టోబరు 29 నుండి నిరాహారదీక్షలో వున్న ప్రయోజన కార్మికసమితి అసిస్టెంటు కార్యదర్శి శ్రీ బుచ్చయ్యను నగరపాలికలు ఆత్మహత్యా ప్రయత్నం నేరంక్రింద అరెస్టుచేశారు. వెంటనే బుచ్చయ్యను ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు.

పనివారి కోర్కెలపట్ల కార్పొరేషన్ మూసుకున్న నిరసనదీక్ష 14 నుండి పనివారిని తొలగించినందుకు అనుమతిగా శ్రీ బుచ్చయ్య నిరాహారదీక్ష పూనారు. సహచరులు ఆస్పత్రికిచ్చి బుచ్చయ్య చేత పాలు త్రాగించారు.

పొరపాటు వల్ల దొరికిన దొంగ

పాలకుర్తి, నవంబర్ 7: శ్రీ సుద్దాల జనార్దనరెడ్డి అనే పెంకటాపురం (పరకాల తాలూకా) గ్రామం బాహ్యభూమి పాత్యుద్యోగి పరిధిలో కేంద్ర చేతి ప్రాథమిక కేంద్రంలో జరిగిన తొంగతనం కేసులో సుమారు రూ 3300 పట్టుబడాయి. తోడుదొంగ లక్ష్మీనారాయణ అనే అతని ఇంటిలో ఈ డబ్బును భాగీకులుగా పంచుకోవడానికి వచ్చాడు. అతనిని అరెస్టు చేశారు కూడా.

ఆర్థికపరమైన కారణాలవల్ల పెద్దమ్మ కారణాలు చేతి కుటీరాలలో తనపని పూర్తి కాక తన కొలువులో రాత్రి జనార్దనరెడ్డి ముందు ఆంగనంలో పడుకొని వున్నాడట. తాయనే తన సహచరుడైనట్లుగా, లక్ష్మీనారాయణ అతనిని నిద్ర లేపాడట. తానమకున్న సమయి కాకపోయే అప్పటికి ఎంగకు పడుకున్నాడని ఈ ప్రశ్న, ఆ ప్రశ్న అడిగి నట్టి పాయాడట. ఈ విషయాన్ని శ్రీ జనార్దనరెడ్డి పోలీసులకు తెప్పించాడు. ఆ పైన శ్రీ లక్ష్మీనారాయణ తన నేరం అంగీకరిస్తూ పోలీసులకు కంటికి తీసుకొనివెళ్లి దాచిన దొంగతనాన్ని వారి స్వాధీనం చేసినట్టు తెలుస్తున్నది. (స్వ. వి.)

నెల్లూరువద్ద గుడ్సు ప్రమాదం

నెల్లూరు, నవంబరు 8: తిరుమంచిరి నుండి మద్రాసు బయలుదేరిన గుడ్సు బండి ఇవాళ తెల్లవారు ఝామున 3-30 లకు నెల్లూరు దగ్గర పట్టాలు తప్పింది. ఇంజనుకు ప్రక్కన గాండువెలు పట్టాలపై ప్రక్కకు పడివున్న సంగతి గార్డు గమనించి ఆపివేశాడు. గార్డుకు స్వల్ప గాయాలు అస్పత్రిలో చేర్చారు. (స్వ. వి.)

కాంగోలో సమితి చర్యలకు లుముంబా సంపూర్ణామోదం

తన ప్రభుత్వాన్నే గుర్తించాలని విజ్ఞప్తి

సర్వ పతినిధిసభలో చర్చ వాయిదా

లియోపాల్డ్‌విల్లే, నవంబరు 8: కాంగోలో సమితి సలిసుకుంటున్న చర్యలను, సమితికి మూడురోజుల క్రితం నివేదిక సమర్పించిన శ్రీ హామర్‌షోల్డ్‌ను సమర్థిస్తూ కాంగో మొదటి ప్రధాని శ్రీ పాట్రిస్ లుముంబా నేడిక్కడ ప్రకటన చేశారు. కాంగోపై సమితి గతవారం ప్రచురించిన నివేదికను సమర్థించారు.

"కాంగోలో నా ప్రభుత్వ ఉనికిని సమితి గుర్తించాలి. కాంగో పౌరసంఘటనలను గౌరవించి పాటించాలి. కాంగో ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించే కాంగో పార్లమెంటు, సమితి సర్వసభ్య సమావేశం ఈ పరిస్థితిని గుర్తించి వ్యవహరించాలని కాంగో ప్రజలు, పార్లమెంటు, ప్రభుత్వం, కోరుకున్నారు. కల్లోలం, అరాచకత్వంలోని చేతిని కాపాడటంలో సమితి పట్ల, కార్యదర్శిపట్ల మేము అంతా విశ్వాసం కలిగివున్నాం."

సమితిలో చర్చ వాయిదా

ఐక్యరాజ్యసమితి, నవంబరు 7: కాంగోపరిస్థితి గురించి చర్చించేందుకు సమావేశమైన సమితి భద్రత ప్రతినిధిసభ నేడు వాయిదాపడింది. కాంగో అధ్యక్షుడు కసవుబూకాక గౌరవార్థం ఇలా వాయిదా వేశారు.

ఈ సూచనను దహోమీ ప్రతినిధి ఫ్రాంకోయిస్ అపాసన చేశారు. ఓటు తీయగా 81 మంది అనుకూలంగా, 13 మంది వ్యతిరేకంగా ఓటు చేశారు. 12 మంది గైరాహాజరయ్యారు.

తిరిగి శుక్రవారమ్ మధ్యాహ్నం (బుధవారం 8 గంటలకు) సభా సమావేశం అవుతుందని అధ్యక్షుడు శ్రీ జోలాండ్ ప్రకటించారు.

కాంగో ప్రతినిధులకు మాటం కల్పించాలని, పార్లమెంటును పునఃప్రతిష్ఠించే ప్రయత్నాలు చేయాలని కోరిక అక్కడ ఆధ్యక్షుడు తీర్మానాన్ని తేకుండ అలాగే అడ్డగించారు.

సమావేశం ప్రారంభం కావటానికి కొనుగు కొద్దిసేపటి క్రితం కాంగో అధ్యక్షుడు కసవుబూ న్యూయార్కు వచ్చారు. ఆయన సర్వసభ్య సమావేశం ప్రసంగించాలన్నా, చర్చలలో పాలుగొనాలన్నా, కోర్కెమీ వుండవోదని ఆశించిన అధ్యక్షుడి వర్గాలు భావిస్తున్నవి. అయితే ఆయనయినా తన తరఫున నియమించిన మంత్రి చిక్కా రాజధానిని, ఆ ప్రతినిధి బృందాన్ని, అధ్యక్షుడిని, వకాలు చేసేవారు అనుమానిస్తున్నారు.

భారత్‌కు ఇటలీ 50 కోట్ల ఋణం

మాంటికాటినీ సంస సంసిద్ధత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబరు 7: భారత మరియు ఇటలీ ప్రధానులిరువురు కాలంలో పరస్పర సంప్రతింపుల ద్వారా ప్రారంభించే పథకాల కొరకు 50 కోట్ల రూపాయల ఋణం ఇవ్వడానికి 'మాంటికాటినీ' అనే ఇటాలియన్ సంస్థ సంసిద్ధత తెల్లపరిచింది. ఇందుకుగాను అయ్యవచ్చిన కార్యాలకు అయ్యే ఖర్చు కేంద్ర భారతప్రభుత్వంతో సహకరిస్తూ ఉన్నది.

బాబుల త్రవ్వకానికి తనఖా బ్యాంకుల పెట్టుబడి

శ్రీ రంగారెడ్డి: లక్షా: ప్రభుత్వం అన్ని విధాలా సహాయం చేస్తుందని మంత్రి హామీ

హైదరాబాదు, నవంబరు 8: ఆంధ్ర సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు వర్షసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా సహకార శాఖ మంత్రి శ్రీ పిడిపర్తి రంగారెడ్డి బావుల త్రవ్వకం పథకానికి ఆర్థిక సహాయం చేసేటప్పుడు భూమి తనఖా బ్యాంకుకు ప్రభుత్వం అవసరమైనంత చేయగలదని హామీ ఇచ్చారు. రాయలసీమ బావులు త్రవ్వకానికి ఆర్థిక సహాయం చేయటంలో భూమి తనఖా బ్యాంకుకు ప్రభుత్వం అవసరమైనంత సహాయం చేయగలదని హామీ ఇచ్చారు. రాయలసీమలో

విప్లవోత్సవ సైనిక విన్యాసాలలో రష్యా రాకెట్లప్రదర్శనం

శాంతిని భగ్నపరిచే వారిపై కోలుకోలేని దెబ్బతీయగలమని రక్షణ మంత్రి హెచ్చరిక

మాస్కో, నవంబర్ 7: "శాంతికి భంగం కలుగజేసే సామ్రాజ్య వాదులపై సోవియట్ సాయుధ దళాలు తిరుగులేని దెబ్బతీయగలవు" అని రక్షణమంత్రి మార్షల్ రోడియన్ మాలినోవ్‌స్కీ నేడు తీవ్ర హెచ్చరిక చేశారు.

మాస్కో, నవంబరు 7: 10 అడుగుల పొడవుగల "నెండి సూదులు" మొదలు 60 అడుగులపొడవున్న బ్రహ్మాండ రాకెట్లవరకు తివకుగల రాకెట్ బల్వంతా రష్యా నేడు ప్రదర్శించింది. ఇందులో గత మే ఒకటవ తేదీన అమెరికా యు-2 విమానాన్ని కూల్చివేసిన "నెండి సూది" ప్రతి రూపం కూడా ఉంది.

ఇంతవరకూ ఎవరూ చూడని రాకెట్లు 2 మాత్రమే ఈ ప్రదర్శనంలో ఉన్నాయి.

రష్యానాయకుల సమక్షంలో అక్టోబరు విప్లవ వార్షికోత్సవం రెడ్ స్క్వేర్ మైదానంలో జరిగింది. ఇందులో రాకెట్లు, వాటిని ప్రయోగించే/బలగాలు సహా సైనిక విన్యాస కార్యక్రమం క్రింద హల్గాన్నాయి. టాంకులు, సాంప్రదాయ విధమైన సైనిక దళాలు, 20 అడుగుల పొడవుగల అణు-విధ్వంసక క్షిపణులుకూడా రెడ్ స్క్వేర్ మైదానంలో విన్యాసాలు జరిపాయి.

25 నిముషాలపాటు జరిగిన ఈ సైనిక విన్యాస కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ రక్షణ శాఖ మంత్రి మార్షల్ రోడియన్ మాలినోవ్‌స్కీ ఇలా అన్నారు:

"సామ్రాజ్యవాదులు శాంతికి భంగం కలిగిస్తే, అందుకు రష్యా సైనిక బలాలు ప్రతీకార చర్యను జరిపితీరుతాయి.

"సర్వ్యా శాంతి విధానానికి అమెరికా కాయకల్పం క్రింద ఏర్పడిన ప్రతికూలత వల్లనే మేము రక్షణ బలాలను పటిష్ఠం చేసుకోవలసి వచ్చింది."

సైనిక విన్యాసానంతరం పారదందవ స్వీకారోత్సవం జరిగింది. ఇందులో కార్మికులంతా జండాలు, చెనిన్ చిత్రపటాలు, ప్రస్తుత సోవియట్ నాయకుల చిత్రపటాలు, పారిశ్రామిక పరికరాల ప్రతికూపాలు చేత ధరించి 2 గంటల 25 నిమిషాలసేపు ఊరేగారు. ఒక దశిం జండాపంతా పూర్తిగా మోసుకు వెళ్ళింది.

అంతకుముందు, మార్షల్ మాలినోవ్‌స్కీ, మాస్కో సైనిక దళానికి కొత్త నాయకుడు జనరల్ నికొలాయ్ క్రిలోవ్‌ను రాకెట్ దళాలను తనిఖీ చేశాడు.

వృద్ధుల ముందంజ

స్వతంత్రపార్టీ ఏర్పాటుకు కారణం: రాజాజీ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, నవంబర్ 7: "యువకులు తమ కార్యక్రమాలను నిర్వహించలేకపోతే వృద్ధులు ముందుకు రావలసి వస్తున్నది. నేడు ప్రభుత్వాన్ని పరిదిద్దవలసి వస్తుండగా యువకులు పూనుకోనందువల్ల వృద్ధులమైన మేము స్వతంత్రపార్టీని నెలకొల్పి పనిచేయవలసి వస్తున్నది. యువకులు రావడమంటూనే తాము తప్పుకుంటామని ఇక్కడ 'వాహిని' వారి పత్రిక రజతోత్సవ సభలో మూట్లాడుతూ శ్రీ సి. రాజగోపాలాచారి అన్నారు.

పత్రికల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ దేశ పత్రికలన్నీ వారపత్రికలు కీర్తి వంతమైనవని అన్నారు.

సభకు ఉత్తర ప్రదేశ్ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీపలివాల్ అధ్యక్షత వహించారు. పత్రిక సంపాదకుడు శ్రీ ఎ. ఉమామహేశ్వరరావు స్వాగతము చెప్పి 250 దేశాల ప్రత్యేక సంచికను రాజాజీకి బహూకరించారు.

యెతికోసం యాత్ర విరమణ

ఖట్మండూ, నవంబర్ 7. ఎవరెస్ట్ నిత్య హిమగిరి శోల్వాలింగ్ ప్రాంతంలో యెతికోసం అన్వేషణ విరమించినట్లు అది విశ్వసనీయంగా తెలియవచ్చింది. 18 నేల అడుగుల ఎత్తున కల రిడియా పర్వతి ప్రాంతం మన్ను హిమగిరి బృందానికి మంచు మనిషి అడుగుజాడలు కన్పించిన విషయం పాఠకులకు విదితమే.

శోల్వాలింగ్ ప్రాంతాన్ని ఎవరెస్టు కుంభలంతో కలిపే కొండలా పేలాకనుమలో యెతి అన్వేషణకు హిమగిరి బృందం వెళ్లిపోయిందా ఇంకా తెలియలేదు.

పార్లమెంటు ఉపఎన్నిక: 2 రోజులు పోలింగ్

హైదరాబాదు, నవంబరు 7. నల్గొండ నియోజకవర్గంనుండి పార్లమెంటుకు ఈనెల 19, 20 తేదీలలో ఉపఎన్నికలు జరుగుతాయని తెలుస్తున్నది.

ఈ నియోజకవర్గంలో మొత్తం 1005 పోలింగ్ కేంద్రాలు ఉంటాయి. 19 వ తేదీన 552 కేంద్రాలలోను, 20 వ తేదీన మిగిలిన కేంద్రాలలోను ఎన్నికలు జరుగుతాయి.

చప్రాసీ వ్యవస్థ పోవాలని నెహ్రూ

భోపాల్, నవంబర్ 7. కాయకష్టం చేయటం ఎడల విరక్తులై ఆఫీసులలో కూర్చోవాలని కోరుకునే వారికి పెద్ద పెద్ద జీతాలు ఇవ్వకూడదని ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

"ఈ దేశంలో కొందరు కలవారు తమకొడుకు నడపటానికి డ్రైవర్లు కావాలి అంటారు. డ్రైవర్లు క్లీనర్లు కావాలి అంటారు. క్లీనరుకు ఎంతమంది సేవకులు కావాలంటారో వారు తెలియదు." అంటూ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ చప్రాసీ వ్యవస్థను వ్యంగ్యంగా చిత్రించారు.

కాయకష్టం విలువను ఉగ్గడిస్తూ ప్రధానమంత్రి ఇలా అన్నారు.

ఈ దేశంలో ఒక అధికారి హోదా అతడిక్రింద ఉండే చప్రాసీల సంఖ్యవల్ల నిర్ణయమవుతూ ఉన్నది. ఇలాంటి పరిస్థితి మరి ఏ యితర దేశంలోనూ లేదు. ఈ చప్రాసీ విధానాన్ని దేశం నుండి నిషేధించాలి." అని ప్రధానమంత్రి అన్నారు.

కార్పొరేషన్ కార్మికుల సమ్మె నోటీసు

మజ్దూర్ సభ తీర్మానం:

హైదరాబాద్, నవంబర్ 7: నవంబర్ 28 మొదలుకొని లేదా తిరువాతి పురపాలక సంఘం కార్మికులు నిరవధిక సమ్మె జరుపుతారని తెలియజేస్తూ పురపాలక సంఘంకు సమ్మె నోటీసు జారీ చేసేందుకు మునిసిపల్ మజ్దూర్ సభ కార్యవర్గము నిన్న సమావేశమై తీర్మానించింది.

"సేకమిటీ నిర్దేశించిన సలహాలు జరుపడం లోపురపాలక సంఘంవిఫలమైంది. అందువల్ల 6000 మంది ఉద్యోగులకు లాభాలు నిష్ఫలమయ్యాయి.

చైనా భారత్ సరిహద్దు వివాదం

రంగూన్‌లో చర్చలు ప్రారంభం

రంగూన్, నవంబరు 7:—భారత-చైనాల సరిహద్దులకు సంబంధించిన సమస్య సంఘం మూడవసారిగా నేడు ఇక్కడ సమావేశమయింది.

ఈ సమావేశంలో ఉభయ దేశాల సరిహద్దు చిత్రపటాలను, పత్రాలను పరిశీలిస్తారు.

బర్మా విదేశాంగ శాఖ విశ్రాంతి గృహంలో ఈ సమావేశం తన చర్చలను రహస్యంగా ప్రారంభించింది.

భారతోద్యోగుల నాయకుడు శ్రీ జె. ఎస్. మెహతా విలేఖరులతో మాట్లాడుతూ ఉభయదేశాల సరిహద్దు సమస్య గురించి తాము ఏమేమి చేస్తున్నదీ తెలియజెప్పలేమని, కాని, సమావేశాలు రహస్యత్రం ఒక ప్రకటన చేయగలమని అన్నారు.

రాజభవనం వార్తలు

హైదరాబాదు, నవంబరు 7. ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న రాజభవన్‌లో గవర్నరును కలుసుకున్నారు.

గవర్నర్, శ్రీమతి లలితా పాణిగ్రహి విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్లారు.

రామదాస్, హంసాబాయ్ మరణ దోపిడీల కేసు

395 మంది ప్రాసిక్యూషన్ సాక్షులలో 100 మంది విచారణ ముగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 7: రామదాస్, హంసాబాయి మొదలైన 9 మందిపై మోపిన దోపిడి కేసుల విచారణలో ఇంతవరకూ 100 మంది ప్రాసిక్యూషన్ సాక్షులను విచారించటం పూర్తయింది. ఇంకా 295 మంది నుంచి సాక్ష్యం తీసుకోవలసివుంది.

ఈ దోపిడిగాండ్లు పైరాగులవలె తిరుగుతూ రాయచూరు, ఉస్మానాబాద్, కరంగల్, నల్లగొండ, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఎన్నో లక్షల ఆస్తిని దోచుకొన్నట్లు అరోపణ. విరికి ఓపెన్ సింగ్ అనేవాడు నాయకుడుగా వుండే వాడట. అతడు ఇంకా పట్టుబడలేదు.

పోలీసులు చెప్పిన దానినిబట్టి ఈ ముఠా పైరాగుల వేషాలు వేసుకొని ఆయా గ్రామాలకు వెళ్లేవారట. రాత్రిళ్లు వీరిలో కొందరు గీతా ఉపన్యాసాలు పేరిట జనాన్ని సభలకు ఆకర్షించేవారట. మిగతావాడు ఆ అదునులో దోపిడీలు చేసేవారు. ముఠాలోని స్త్రీలు ఏ యింటిముందో పడితే ఎక్కువ లాభపాటిగా వుంటుందో సమాచారం సేకరించేవారట.

న్యూఢిల్లీ, నవంబరు 7: సహకార చక్కెర ఫ్యాక్టరీల జాతీయ సమాఖ్య ఏర్పాటుకు సంబంధించిన ప్రయత్నాలన్నీ పూర్తయినాయి త్వరలో రిజిస్టరు కాబోతున్నది. 26 ఫ్యాక్టరీలు దీనిని ఏర్పాటు చేస్తున్నాయి.

మిలిటరీ శకటం క్రింద పడి 11 ఏండ్ల బాలుని దుర్మరణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 7: ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ భవనందగ్గర పైలెట్ తోక్కుతూ వస్తున్న 11 సంవత్సరాల బాలుని మీదనుండి మిలిటరీ లారీ ఒకటి వెళ్ళిపోయింది. బాలుడు తక్షణం మరణించాడు. లారీ డ్రైవరు రతిన్ సింగ్‌ను అరెస్టుచేసి, తిరువాత బెయిల్ మీద విడుదల చేశారు.

ఉన్నత ఆదర్శాలు, ఆకాంక్షలతోపాటు

యువతీ యువకుల్లో సాహసం అవసరం

నెహ్రూ ఉద్బోధ: నవయుగ ధర్మానికి తగ్గట్లు తయారవాలని ప్రధాని సలహా

భోపాల్, నవంబరు 7: "యువతీ యువకులు కళకళలాడుతూ సాహసవంతులుగా ఉండాలి. ఉన్నతాదర్శాలూ, ఆకాంక్షలు కలిగివుండాలి. చిన్న చిన్న కార్యాలు ఎడల కాకుండా బృహత్కార్యాలను నిర్వహించేందుకు ఆకాంక్షించాలి" అని భారత ప్రధాని నెహ్రూ దేశపు ఉద్బోధించారు.

"సాంకేతిక శాస్త్రీయ పురోభివృద్ధులద్వారా ప్రపంచం క్షిప్రపరిణామం పొందుతోంది. ఈమార్పుల కనుగుణంగా యువకులు ఈపరిణామంలో పాల్గొనాలి. కృతనిశ్చయంతోనూ, ఉత్సాహంతోనూ, అత్మవిశ్వాసంతోనూ యువకులు ఈ పరిణామదిశకు అగ్రగాములు కావాలి. లేకపోతే మనం వెనుకబడిపోతాం" అని ప్రధానమంత్రి అన్నారు.

హోమీబాబా ప్రభుత్వ కళాశాల శాస్త్రీయశాఖ భవనాలను ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

"పురాతనకాలంలో భారతదేశం సాహసవంతులకు పేరు మోసింది. ఆనాటి భారతీయులు తరచు ప్రపంచంలోని వివిధ దేశాలను పందర్శిస్తుండేవారు. విదేశాలలో భారతీయాగరికతా చిహ్నాలు ఈనాటికీ గోచరించటానికి ఇదే కారణం. అరోజులలో ఈ దేశ ప్రజలు అత్యంత సాహసోత్సాహవంతులు. ఎవిధమైన పదుపాయాలూ లేని ఆనాడే వారు పెద్దపెద్ద సాహస యాత్రలు చేస్తూవుండేవారు.

"సున్న" సంకేతాన్ని కనుగొన్నది భారతీయులే. తిరువాతికాలంలో పరోపాకులవారు అనుసరించిన అరబిక్ సంఖ్యల జన్మస్థానంకూడా భారత దేశమే.

కొలంబస్ మన దేశీయులలో సాహసభావం అంతరించింది. కులాలు గానూ, మతాలుగానూ విభజింపబడి చివరికి విదేశాలకు బానిసలుగా పడటమే పాపమనే స్థితికి వచ్చింది మన పాకిరితి.

భారతదేశం స్వతంత్రమైనప్పుడే పరోపకారాన్నాయి ఈసమయాన్ని సద్వినియోగం చేసుకున్నాయి. సాంకేతిక, శాస్త్రీయ రంగాలలో పురోగమించాయి. ఆయా దేశాలలో అనేక విప్లవాలు జరిగాయి. ప్రజలు ఆత్మవిశ్వాసంతో, కృతనిశ్చయముతో విజయాన్ని సాధించారు.

మన భారతీయులుమాత్రం ప్రాతపద్ధతులనే పట్టుకొని ప్రాకులాడుతూ ఉండటంతో బాగా వెనుకపడిపోయారు. దారి తప్పారు. ఇంతలో స్వరాజ్యం లభించటంతో ప్రపంచ పరిణామంతో గమించటానికి, పురోభివృద్ధిచెందటానికి మనకు మరొకవత్సరకాలం లభించింది. దీనిని సద్వినియోగం చేసుకోవాలి" అని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

"గత యాభై సంవత్సరాలలోను ప్రపంచం శాస్త్రీయ, సాంకేతికరంగాలలో అత్యధ్భుతమైన పురోభివృద్ధిని సాధించింది. రాబోయే సంవత్సరాలలో ఇంకా సాధించనుంది. ఈదేశ ప్రజలు ఉనికికి భంగంకలుగకుండా ఉండాలంటే ఈ పరిణామానికి అనుగుణమైన పరిణతిని పొందాలి. ఇది శాస్త్రీయ సాంకేతిక సవాళ్ళు.

"ప్రపంచంలో విప్లవాత్మక పరిణామాలు వస్తున్నాయి. ప్రజాస్వామ్య ఆర్థిక సాంఘిక, రాజకీయ పురోభివృద్ధిని సాధించటమే యీవిప్లవాల అంతిమార్థం. ఈ విప్లవంలో విజయం సాధించాలంటే పరిణతి సంతరించుకోవాలి.

శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాల వల్ల అధ్యాత్మిక చింతనను, తత్వచింతనను విస్మరించకూడదు. రెంటినీ సమన్వయం చేయాలి.

ఇటీవల కనుగొనబడిన అటంబాంబు మొదలైనవి నిర్మాణానికీ, విధ్వంసానికీ కూడా పనికివస్తాయి. ప్రపంచం ప్రమాదం నుండి పరిరక్షింపబడాలంటే ఆత్మచింతనతో కూడిన శాస్త్రీయ సాంకేతిక పురోభివృద్ధి అవసరం. శాంతిక ప్రపంచాన్ని అర్థం చేసుకొని పర్యావేక్షణ చేయటానికి శాస్త్రం ఈనాడు సహకరిస్తోంది దేశ సంక్షేమం దృష్ట్యా ఈనాటి యువకులు ఈ జిజ్ఞాసతో పురోగమించాలి. యువకులలో నిరాశావాదం పనికిరాదు అది యువకులకే కాక దేశానికి కూడా కీడు చేస్తుంది. ఏ యువతి కయినా యువకునికయినా ఉద్యోగం దొరకనంత మాత్రాన నిరాశకలుగకూడదు. ఆలాంటి యువతీ యువకులు పొలానికి వెళ్ళి వ్యవసాయం చేయాలి. కాయకష్టంచేసి జీవనోపాధిని సంపాదించాలి" అని ప్రధానమంత్రి అన్నారు.

ఈ దేశంలో కాయకష్టానికి విలువ లేకుండా పోయిందనీ ఎంతో పురోభివృద్ధి చెందిన ఇతరదేశాలలో అత్యున్నత బిరుదులవారు కూడా కాయకష్టం చేస్తారనీ ప్రధానమంత్రి అన్నారు.

యువకుల నుద్దేశించి ప్రసంగిస్తూ దేశ పురోభివృద్ధిలో యువతులు ప్రముఖ పాత్ర వహించాలని శ్రీ నెహ్రూ అన్నారు.

యువతీ యువకులు దేశ పునర్నిర్మాణానికి ఏకోన్ముఖంగా కృషి చేయాలని శ్రీ నెహ్రూ అన్నారు.

రక్షణసంవత్సరాంతానికి నాగరాష్ట్ర అవతరణ

తాత్కాలిక సలహాసంఘం నియామకానికి త్వరలో రాష్ట్రపతి ఉత్తర్వు

షిల్లాంగ్, నవంబర్ 7: నాగప్రాంతంలోని 14 జాతుల వాళ్లు సంప్రతింపుల సంఘసభ్యులను (39 మంది) ఎన్నుకోవడం పూర్తయినతర్వాత ఏర్పాటయ్యే ప్రత్యేక నాగ రాష్ట్రానికి తాత్కాలిక సలహా సంఘంను ఏర్పాటుచేసే అధికారం ఇస్తూ భారతరాష్ట్రపతి ఒక ఉత్తర్వు జారీచేస్తారు అని టుయన్‌సాంగ్ ప్రాంతం కమీషనర్ శ్రీరామున్నీ నేడిక్కడ చెప్పారు.

అంగమి, చాక్‌సాంగ్స్ జాతులు తప్ప మిగిలిన నాగజాతుల వాళ్ళు సంప్రతింపుల సంఘంకు తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు. చాక్‌సాంగ్స్ జాతి ప్రతినిధులు ఎక్కువ మంది పోటీ చేస్తున్నందున, అజాతి ప్రతినిధుల ఎన్నిక ఆలస్యమయినది. వీళ్లు ముగ్గురు ప్రతినిధులను ఎన్నుకోవలసి వున్నది. నవంబర్ 11వ ఎన్నిక జరుగుతుంది.

అంగమి జాతి (ఫిజోజాతి) 6 వర్గాలుగా సమావేశమై 4 గురు సభ్యులను ఎన్నుకోవాలని చూస్తున్నది. అంతకంటే ఒకసారి వారి ప్రతినిధులను ఎన్నుకోవటం మంచిదని భావించారు. త్వరలో సమావేశమవుతున్నారు. అని శ్రీరామున్నీ చెప్పారు.

"సంవత్సరాంతంలో నాగరాష్ట్ర అవతరణకు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం జరుపాలని నాగ ప్రజల కోరిక. అందుకు ప్రధాని అంగీకరించారు. తమ జిల్లాలలో ప్రధాని నెహ్రూ పర్యటించాలని అన్ని నాగజాతుల వాళ్ళు కోరుతున్నారు. ప్రధాని శ్రీ నెహ్రూకు వారం దినాల కార్యక్రమం తయారు చేయబడుతుందని భావించారు.

సెప్టెంబర్‌లో ఎన్నికలు జరుగకుండా చేయాలని ప్రయత్నం జరిగింది. కాని ఫలించలేదు. నాగులకు గ్రామప్రజలు ఎదురు తిరిగారు. గ్రామాల్లో నాగ విద్రోహులు యువకులను కనపడకుండా ఎత్తుకపోయారు అంగుకల్ల ఎన్నికలు ఆగిపోతాయని విద్రోహులు భావించారు. కాని గ్రామ ప్రజలు ఎన్నికలు జరిపారు. విద్రోహులు ఎత్తుకపోయిన కొంత మంది యువకులు తిరిగి వస్తున్నారు. ఎన్నికలు పూర్తయినప్పటి నుండి నాగ విద్రోహులు ఎక్కువ దాడులు జరుపడం లేదు" అని కమీషనర్ శ్రీరామున్నీ చెప్పారు.

ఆంధ్రా సిమెంటు కార్మికులకు బోనస్

ఒకనెల జీతం ఇవ్వాలని న్యాయస్థానం తీర్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 7: 1958 సంవత్సరానికి బోనసు ఇవ్వాలని ఆంధ్రా సిమెంటు కార్మికులు కోరినకోరిక సబబేనని యజమానులకు కార్మికులకు వచ్చిన తగాదాను విచారించి హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానము అధ్యక్షుడు శ్రీ మీర్ సయ్యద్ అలీఖాన్ తీర్పుయిచ్చారు. ఒకనెల ప్రాతిపదికన బోనసు చెల్లించాలని ఆదేశించారు.

అయితే ప్రభుత్వానికి అదనముగా చెల్లించి కంపెనీకి ముదిరాకచ్చిన పన్ను మొత్తాన్ని బోనసు ఇచ్చే సందర్భమున మొత్తము లాభాలలో చేర్చాలనే కార్మికుల కోర్కెను న్యాయస్థానము నిరాకరించింది.

చైనాలో రష్యా విప్లవోత్సవం

మావ్ సేతుంగ్ హాజరు

పెకింగ్, నవంబరు 7. చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావ్ సేతుంగ్ ఈ రాత్రి ఇక్కడి సోవియట్ రాయబారి కార్యాలయంలో జరిగిన అక్టోబర్ విప్లవోత్సవానికి హాజరు అయినారు.

శ్రీ మావ్ సేతుంగ్ సాధారణంగా పదిమందికి కనిపించటం చాలా అరుగు. అందుచేత ఇది విశేషంగా ఎంచబడుతోంది. ఆయన రాయకార్యాలయ చైనా ప్రభుత్వ ప్రతినిధులు చాలామంది ఈ ఉత్సవానికి హాజరైనారు.

చైనాప్రధాని శ్రీ చౌ ఎన్ లై సోవియట్ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ ఉభయ దేశాల ప్రజల స్నేహం, సంక్షేమభావాలు విప్లవం రోజుల్లోనూ, శాంతియుత నిర్మాణ కాలంలోనూ కూడా పెద్దపెద్ద అగ్నిపరీక్షలను తట్టుకొని నిలబడ్డవన్నారు. ప్రపంచ శాంతి పరిరక్షణకూ, మానవాళ్యుదయ సాధనకూ తమ ఉభయులమధ్య స్నేహ సంక్షేమభావాలు వుండటం ఎంతో ప్రధానమైనవి ఈ రెండు దేశాల ప్రజలూ స్పష్టంగా తెలుసుననికూడా అన్నారు.

ఆంధ్ర పురపాలక సంఘాధ్యక్షుల మండలి సమావేశం

ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 7. శ్రీ ముప్పన్న రామారావు అధ్యక్షతన హిమాయత్ నగర్‌లోని మండలి కార్యాలయంలో ఆంధ్ర పురపాలక సంఘాధ్యక్షుల మండలి కార్యవర్గం నిన్న సమావేశమైంది.

సమావేశానికి క్రియలు శ్రీ. వరసింహారావు (మచిలీపట్నము), పి. కోటిరెడ్డి (గూడూరు), యం. డి. దావూద్ (గుంటూరు), శ్రీ. సూర్యనారాయణ (శ్రీకాకుళపట్నము), పాండ. పి. వరసింహయ్య (ఆదోని), మహబూబ్ అలీఖాన్ (కర్నూలు) హాజరయ్యారు.

కార్యవర్గ సమావేశం ఈ సంవత్సరం జనాభాగణనల పట్టికను, ఆడిట్ నివేదికను పరిశీలించి అంగీకరించింది. మండల వ్యాయం ఖాతాను పెద్దాపురంనుండి హైదరాబాద్ కుమార్చేందుకు అంగీకరించారు. మునిసిపాలిటీకి సంబంధించిన ఒక సమగ్రమైన చట్టంను అమోదింపజేయటకు పంటనే తీసుకోవలసిన చర్యలు తీసుకోవలని, పురపాలక సంఘాల కార్యనిర్వాహక కాలాన్ని 3 ఏండ్లనుండి 5 ఏండ్లకు పెంచేట్లు చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని, ఇందుకుగాను ముఖ్యమంత్రివద్దకు ప్రతినిధివర్గం వెళ్ళాలని కార్యవర్గ సమావేశం తీర్మానించింది.

పురపాలక సంఘాధ్యక్షుల మండలి భవనం కొండపఅంతస్తు కట్టించాలని సమావేశం తీర్మానించింది. మూడక్కగేడ్ కమీషనర్ గ్రేడును పెంచాలని, వారికి గజెటెడ్ హోదా యివ్వాలని సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

మురికివాడల సరిహద్దుల్లోపల వున్న పట్టాభూములపై భూమి శిస్తు వసూలు చేయవద్దని, వసూలు చేయటంవల్ల ఆ భూములపై రెండుపార్టు పన్ను విధించి పట్టాదారులు, పనులను శీఘ్రంగా చేయించేందుకు మూడవతరగతి మునిసిపాలిటీలకు మునిసిపల్ ఇంజనీర్లను నియమించి వలసిందిగాను సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

మీరు ఉబ్బసం వల్ల బాధపడుతుంటే

దీనిని చదవండి

ఎఫెడోన్ విత్తనం మరియు కంపెనీ దాదులు

జె. ఎల్. మూవన్, సన్ అండ్ కోస్, (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కొండాపూర్ - కలకత్తా - మద్రాస్ - ఢిల్లీ

EPHAZONE

ఎఫెడోన్ విత్తనాలు మరియు కంపెనీ దాదులు

జె. ఎల్. మూవన్, సన్ అండ్ కోస్, (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కొండాపూర్ - కలకత్తా - మద్రాస్ - ఢిల్లీ

det

డెట్‌తో అతి తెల్లగా మిక్కిలి శుభ్రముగా బాగుగా ఉతుకవచ్చును.

det

రెడ్-సూడు, సైలాన్, ఉన్ని, పట్టు వంటి అన్ని గుడ్డలను ఆశ్చర్యము గొలుపు నట్లు శుభ్రపరచును.

మన్సిస్ అయిల్ మిల్స్ లిమిటెడ్, కొలంబో

గుంటూరు జిల్లాలో ఎరువుల పంపిణీ

జిల్లా సొసైటీ ఉపాధ్యక్షుని ప్రకటన

గుంటూరు, నవంబరు 8: రైతులకు ఎరువులు విక్రయించలేదని గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఉపాధ్యక్షులు శ్రీ మంతెన వెంకటరాజు నేడిందనేవార్త పూర్తిగా తప్పని, జిల్లా ప్రజలకిది అది విరుద్ధమైనదని ఈ సొసైటీ ఉపాధ్యక్షులు శ్రీ జి. పున్నయ్యశాస్త్రి నేడొక ప్రకటన చేశారు.

గత నెల 26 వ తేదీన ఒక్కొక్క 40 గ్రాములకు ఎరువులు పట్టాడానికి టీ దని, ఈ మూడు కాలనీలలోనూ మూడు సొసైటీలకు మాత్రమే విక్రయించలేదన్నారు. ఇంగులో కొండింటికి సైకిళ్లు లేవని, మూడవదాని కోలా మసరించి జిల్లా కలక్టరుకు సమాచారం అడిగివున్నామన్నారు. క్రితంవారం ఆ చేక సొసైటీలకు సుమారు లక్షరూపాయల ఎరువులు సప్లయి చేశామన్నారు.

అయితే జిల్లా సొసైటీ అధ్యక్షులు శ్రీ మంతెన వెంకటరాజు (ఎం.ఎల్.ఎ) జిల్లాలో ఎరువుల సమయం అయిపోయింది కనక ఇంకా జిల్లా పరిషత్తు యిచ్చే కోటాలు వచ్చే సీజన్‌కోసం చీకటిబాగుకు పోయే ప్రమాదంవుందని, ఇప్పుడిది రైతుల నిజమైన అవసరాలను తీర్చబడంటూ జిల్లాపరిషత్తు అధ్యక్షులకు కరమాపం పంపినమాట నిజమన్నారు. పొగాకు, మిరపకాయలకు, కొల్లచెరువు పొగాకులకు ఎరువులు ఇప్పటికీ ఇవ్వకపోవడం అయన స్పష్టం చేశారన్నారు. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి, వ్యవసాయశాఖ డైరెక్టరుకు కూడా వారు గుంటూరులోవున్నప్పుడు శ్రీ మంతెన వెంకటరాజు వివరించి, అందరి అధికారులకు ఈ విషయం ఎరుకపరచారన్నారు.

ఎరువుల సప్లయిని గురించి తాను వివరించిన పరిస్థితుల దృష్ట్యా, సమృద్ధాన్నంగా శ్రీ మంతెన వెంకటరాజునిచ్చిన ఉత్తమ మార్గానికు వివరీతార్థాలు తీయడం తగదని శ్రీ పున్నయ్యశాస్త్రి తన ప్రకటనలో కోరారు. (స్వ. వి.)

శ్రీ కాట్రగడ్డ నరసయ్యకు సన్మానం

విజయవాడ, నవంబరు 1: ఇటీవల విదేశాలలో పర్యటించివచ్చిన నవయుగ ఫిలిమ్స్ మేనేజరు శ్రీ కాట్రగడ్డ నరసయ్యకు ఆర్టోబరు 8 సాయంకాలం మూగ తీసినీమా, శ్రీ నివాసమహాల్ హాలులో యజమానులు సన్మానంచేశారు. సభకు శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ అధ్యక్షత వహించారు. శ్రీ పి. శ్రీనివాసరావు అండ్ సన్స్‌వారు, ఇండో-అమెరికన్ సాంస్కృతికసంఘం, సినిమా పరిశ్రమల సంఘం, భారతి రిపబ్లిక్ సాంస్కృతికసంఘం బాలచిత్రాల సంఘాలు శ్రీ నరసయ్యకు సన్మానపత్రాలు సమర్పించాయి.

కాసమయంలో ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు, ఫ్రగతిసంఘం మాజీ అధ్యక్షుడు డాక్టర్ జంధ్యాల దక్షిణామూర్తి, శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు, శ్రీమతి కె. అచ్చమాంబ మాట్లాడారు. శ్రీ కె. ఎల్. ప్రసాదు ధన్యవాదాలు సమర్పించారు.



పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక సంస్థలు

బెంగుళూరు సభ సిఫారసు

బెంగుళూరు, నవంబర్ 7: రాష్ట్రంలో నగర నిర్మాణ ప్రణాళికా సంస్థలు ఏర్పాటు, అవసరమైనచోట ఒక చట్టాన్ని చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా వున్నదని, పట్టణ గ్రామ ప్రణాళికల మంత్రుల మహాసభ నేడిక్కడ పేర్కొన్నది.

దేశంలో పారిశ్రామిక కార్యకలాపాలు పెరిగిన ఫలితంగా జరుగుతున్న నగరాభివృద్ధి దృష్ట్యా నగర నిర్మాణ ప్రణాళికా సంస్థల ఏర్పాటు ముఖ్యమని ప్రణాళికామంత్రుల మహాసభ భావించింది.

పథకాలు తయారు చేసినవాటిని అంచెలవారీగా అమలుజరుపేందుకు కేంద్రం రాష్ట్రప్రభుత్వాలకు తగు సహాయం చేయాలని సమావేశం సిఫారసు చేసింది.

నగర గ్రామ నిర్మాణ ప్రణాళికా సంస్థల సమావేశం తయారుచేసేందుకు దిగువ పేర్కొనబడిన సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటుచేశారు.

సభ్యులు: శ్రీయుతులు ఎ. డి. జలాన్ (పశ్చిమబెంగాల్ స్థానిక స్వపరిపాలనమంత్రి), ఎ. సుబ్రహ్మణ్యం (సౌరాష్ట్ర కార్మికమంత్రి), యం. ఎ. మాణిక్యవేలు (మద్రాసు గృహనిర్మాణ మంత్రి), సి.యస్.చంద్రశేఖర్, (కేంద్ర ప్రాంతీయ నగరప్రణాళికా సంస్థ), గోవిందనాయక్.

నగర గ్రామీణ ప్రాంతాభివృద్ధి విషయంలో మూడవప్రణాళికా ఉద్దేశ్యాలను మహాసభ బలపరచింది.

ప్రాధాన్యదృష్టితో అవసర ప్రాంతాలకు బృహత్తర ప్రణాళికలను తయారు చేయాలని కేంద్రప్రభుత్వాలను కోరింది. ఇంగుకు మూడవప్రణాళికలో రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థికసహాయం చేసే పథకాన్ని కల్పించాలని ప్రణాళికాసంఘం, కేంద్రప్రభుత్వాలను కూడా కోరింది.

పథకాలను తయారుచేయాలనీ, అమలుజరుపడంలోను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలమధ్య సమన్వయాభివృద్ధిని కల్పించేందుకు తగు ఏర్పాట్లను ఏర్పాటు చేయాలని మంత్రులసమావేశం సిఫారసు చేసింది. తచ్చిసమావేశంలో చర్చించేందుకు ఇంగుకు అవసరమైన సమాచారాన్ని పేకరించారు.

కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె.కాశ్వర్కర్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కర్కార్ సలహా

(ఆంధ్రపత్రిక విలేఖరి)

బెంగుళూరు, నవంబరు 7: బస్తీలలో పెరిగిపోతున్న స్థలాల విలువకన్నా లభించే ఆదాయం అనార్జితపు బదిని సమాజ ప్రయోజనానికి వినియోగించాలో, ధరలు విపరీతంగా పెంచి డబ్బు చేసుకోకుండా 'వివిధమైన చర్యలు తీసుకోవాలో పట్టణ, గ్రామ, విస్తరణ అభివృద్ధి శాఖల మంత్రులు ఆలోచించాలని కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్కార్ సేడు సూచించారు.

రాష్ట్రాల పట్టణ, గ్రామ, విస్తరణ అభివృద్ధి శాఖల మంత్రులు. ప్రణాళికా సంఘం ప్రతినిధులు, కేంద్ర గృహనిర్మాణశాఖ ప్రతినిధులు పాల్గొన్న సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కర్కార్ ఇలా అన్నారు

"పట్టణాలకు నగరాలకు జనాభా విపరీతంగా తరలి వస్తున్నారు. అందువల్ల అక్కడి స్థలాల ధరలు పెరిగిపోతున్నాయి. కష్టపడకుండా బస్తీలో స్థలాల యజమానులు కోటేశ్వరులయ్యారు. తమ కోటులు నింపుకుంటున్నారు. నిజానికి ఈ అదనపు మొత్తంలో కొంతయినా, ఈ పెరుగుదలకు కారకులైన ఆ వ్యక్తి జనాభాకు ముట్టాలి. కనుక ఇలా లభించే సంపదను బస్తీల విస్తరణకు ఎలా వినియోగించాలో ఆలోచించాలి."

"పశ్చిమజర్మనీలోని పట్టణాలలో పరిశ్రమలకు అన్ని సౌకర్యాలు కలిగిస్తున్నారు అయితే ఆ పరిశ్రమలనుంచి కొంత మొత్తాన్ని రాబట్టి పౌనికాభివృద్ధి పనులకు వచ్చిస్తున్నారు. ఒక పరిశ్రమ నెలకొల్పారంటే పనిచేసేవారు అసంఖ్యాకంగా అక్కడికొస్తారు. వారికి ఇళ్లు, రోడ్లు, నీరు రవాణా, మొదలైన వసతులు కావాలి. మన దేశంలో పరిశ్రమలు ఇందు నిమిత్తం స్థానిక సంస్థలకు ఏ మాత్రం ఇవ్వటం లేదు."

"ఓపేలు అనేవి జనాభాగల పట్టణాలకు బ్రహ్మాండమైన పథకాలు తయారుచేయాలని ప్రణాళికాలో తయారు చేయాలని ప్రణాళికా సంఘానికి సూచించాను. ముఖ్యంగా పెద్దనగరాలు, కేంద్ర ప్రభుత్వాలు, రాష్ట్ర రాజధానులు, పరిశ్రమల క్రమ ప్రాధాన్యమివ్వాలనికూడా కోరాం. బాంబాయి, కలకత్తా, భాగ్యనగరాలు, నైవేలి, రాజస్థాన్ కాల్పు ప్రాంతాలకు, ఇతర ముఖ్యమైన గనుల, నిర్మాణకేంద్రాల ప్రాంతాలకు ప్రాముఖ్యమిచ్చి ప్రాంతీయ అభివృద్ధి పథకాలు రూపొందించాలని కూడా సూచించాం. ఉద్యోగం, బస్తీలకు వసతి, రవాణా పదుపాయాలు, మొదలైనవి నిలకడగా వుండేట్లు, క్రమ పద్ధతిలో సవ్యంగా ఆయా ప్రాంతాల అభివృద్ధి జరిగేటు చూడటమే ఈ పథకాల లక్ష్యం."

"ముఖ్య నగరాల పరిసరాలలో స్థలాల అభివృద్ధికి అవకాశం కలిగించాలి. ముమ్మందు ఆయా పట్టణాలు, నగరాలు, విస్తరించి గలవన్న దృష్టితో ఈ అభివృద్ధి జరగాలి. ఈ పథకం వల్ల గృహ నిర్మాణానికి అవసరమైనప్పుడు స్థలాన్ని కూడా సేకరించవచ్చు. ప్రణాళికలకు, స్థానిక సంస్థలకుకూడా కొంత స్థలాన్ని గృహ నిర్మాణాలకై ఇవ్వడానికి వీలుంటుంది. పట్టణ విస్తరణ, అభివృద్ధి, గ్రామబద్ధం చేసేందుకు తగినవిధులు ప్రణాళికలో లభించగలవని ఆశిస్తాను."

"ఈ బస్తీల సమస్య కనీ పట్టణాలకు మరీ చికాకు కలిగిస్తున్నది. అయితే ప్రతి చిక్కు అంశం పరిష్కారం కావలసివచ్చు. కొన్నిసార్లు కొన్ని పరిష్కారం కుదరవచ్చు.

"పట్టణాలు నగరాలు త్వరితగతిని విస్తరిస్తున్నవి. గ్రామాలనుంచి వలస హెచ్చుతున్నది. ఇంగుకల్ల పరిస్థితి ఇలాగే కొనసాగితే 20 వేల మించిన జనాభాగల బస్తీలలోనే 20 శాతం లోపు ఆక్రమించుకుంటాయి, ఇబ్బందులు క్రమంగా పెరిగిపోతాయి."

"ఈ పట్టణాలసమస్య త్వరితగా తేలవలసి వున్నందున భారతప్రభుత్వం కేంద్ర, ప్రాంతీయ, పట్టణ, స్థానికసంస్థల సంఘం నెలకొల్పింది. రాష్ట్రప్రభుత్వాలు, స్థానికసంస్థలు, ప్రాంతీయ, పట్టణ, పథకాలు తయారుచేయటంలో విడివిడిగా కూడా పాల్గొనవచ్చు. ఆర్థిక, కొంపోక, పారిశ్రామిక విషయాలనిపుణులు ఇందులో సభ్యులు."

"ఇప్పటికి ప్రణాళిక అమలుజరిపితే ఏలా 100 మందికి పట్టణాల విస్తరణ, అభివృద్ధి గురించి శిక్షణ ఇవ్వవలసిన కేంద్ర శాస్త్రసిద్ధాంత పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలశాఖ ఏర్పాటు తీసుకున్నది."

మైసూరు మంత్రి శ్రీ టి. సుబ్రహ్మణ్యం స్వాగతమిచ్చారు.

సందిసంలో మధ్యతరగతికి ఇళ్లు

ప్రభుత్వంచే రు 2 లక్షల అప్పు

మద్రాసు, నవంబరు: సందిసములో తిరుపాయి గృహనిర్మాణ సంఘము క్రింద తక్కువ ఆదాయ మధ్యతరగతి గృహనిర్మాణ కల్పించేందుకు తగు సహకారాభివృద్ధి మండలి ప్రభుత్వమువారు రు 2 లక్షలు అప్పు మంజూరు చేశారు.

సహకారాభివృద్ధి మండలి అమలు జరుపుతున్న కేంద్ర ప్రభుత్వ స్వల్ప ఆదాయవర్గ గృహనిర్మాణ పథకము క్రింద అరవై జట్టు ఇళ్లు నిర్మాణానికుగాను మరో రు 10 లక్షలు అప్పుగా మంజూరు చేశారు.

అల్జీరియా పోరు:

ఫ్రెంచి మతశాఖల పజ్ఞప్తి

పారిస్, నవంబరు 2: ఫ్రాన్సులోని 4 మతశాఖలు-కాథలిక్కులు, ప్రొటెస్టంటులు, యూదులు, ముస్లిములు—అల్జీరియాలో జరుగుతున్న యుద్ధాన్ని త్వరితగతిని నివారించాలని ప్రెసిడెంటు దిగాలికు సమిష్టిగా విజ్ఞప్తి చేయగలరని తెలుస్తున్నది. నిన్నటి రోజులో అల్జీరియా యుద్ధం 7 వ సంవత్సరంలో ప్రవేశించింది.

"పెళ్లికానుక" రజతోత్సవం:

'కథబలం చిత్ర విజయానికి మూలం'

—శ్రీ బి. నాగిరెడ్డి ప్రకటన

మద్రాసు, నవంబర్ 7: వినస్ పిక్చర్స్‌వారి "పెళ్లికానుక" రజతోత్సవం సందర్భంగా నిన్న సాయంకాల మిక్కడ స్యూపడ్ లాండ్స్ హోటలులో జరిగిన బహుమాన ప్రదానోత్సవానికి అధ్యక్షత వహించిన సందర్భంలో భారత సినిమా సమాజ్య అధ్యక్షులు శ్రీ బి. నాగిరెడ్డి ప్రసంగిస్తూ చిత్ర విజయానికి కథబలం మూలం అన్నారు.

తమిళంలో ఒక తారాగణంతోను, తెలుగులో మరొక తారాగణంతోను తీసిన "పెళ్లికానుక" జయభేరి మ్రోగించిందంటే కథశక్తే కీలక మన్నారు. సినిమా పరిశ్రమను విమర్శ పరిస్థితి ఎదుర్కొంటున్న ఈ రోజులలో "పెళ్లికానుక"లో సినిమారోజులు మరాయనే ధైర్యం కలుగుతున్నదన్నారు. విజయచిత్రాల నిర్మాతలు తమ పొమ్ముతో తీసిన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి పచ్చజెండా లభించాలని విజయా అధిపతి పలికాయిచ్చారు.

తెలుగు, తమిళ సినిమా పరిశ్రమలోని పెద్దలు బాలాముంది, "పెళ్లికానుక" తెలుగు సాంకేతిక ప్రవీణులు, నవయుగ, అలంకార థియేటర్ ప్రతినిధులు ఈ వుత్సవానికి హాజరైనారు.

"పెళ్లికానుక" యువ దర్శకుడు శ్రీ శ్రీధర్ సదస్యులకు స్వాగతం చెప్పారు. "పెళ్లికానుక" తమిళ వర్షనులో నాయకుడు శ్రీ తమిళనాడే కళాకారులకు, హాస్యనటులకు ఇండి గ్రామీణులు బహుమతులిచ్చారు. పట్టి సిటీ నిర్వహించిన శ్రీ నిమ్మకాయల వెంకట కృష్ణాపురంనుంచి దర్శకుడు శ్రీ శ్రీధర్ తరపున వినస్ సంస్థ బహుమతులలో సత్కరించింది.

శ్రీ తమిళనాడే ప్రసంగిస్తూ ఒక భాషలో ఒక చిత్రం విజయం పొందిందంటే అన్ని భాషలలో సయితం వాటిని తీయడం జరుగుతున్నదని ఇందులో నల్ల మద్రాసుపట్ల శ్రద్ధాసక్తులు తగ్గుతున్నవని, ఇది దక్షిణ భారతానికి బాధకరమని కొదమన్నారు.

శ్రీ బి. వి. రెడ్డి ఉపన్యసిస్తూ "పెళ్లికానుక" పటపటలు, ఇన్నిసి యనుల ప్రజా ప్రాధాన్యతలను ఒక్కొక్కరిగా ఒక్కొక్కటిగా నింపాలలోకనం చేస్తూ శ్రీ శ్రీధర్ పనిభారతి విశేష దర్శకులలో గణ్యస్థానం పొందకలిగారన్నారు. శ్రీ విన్సెంట్ ఛాయాగ్రహణం సర్వత్రీయ రామనాథ్ దగ్గరిని తెలుపుతున్నదన్నారు రజతోత్సవ చిత్రాల నాయకుడు నాగేశ్వరరావు పాత్రలో బిరీసమాతారుకాని పటేంబరని ఒకటి రెండు సందర్భాలలో ఆయన ఆశించిన ఫలితాలు రాకపోయినా, పెద్దల సలహాలు పాటించే సమర్థతయు పని కొస్తాయన్నారు. పటమినా ఆయన కృషిని ఉగడించారు. శ్రీ నిమ్మకాయల, శ్రీ జగన్నాథ్ దర్శకుడు ఎంతో అభినయాలు కోరినవే అంతే యిస్తారని, తరచని విధి వారి అభినయమన్నారు.

శ్రీ చిట్టూరి వి. నాగయ్య మాట్లాడుతూ కథపురాణాదిగట్టిన చిత్రవిజయం సరవంలో చిల్లుకు పోగల దన్నారు కథారచయితగా, స్క్రీన్ ప్లే రచయితగా, దర్శకుని గాయకునుగా శ్రీ శ్రీధర్ చూపిన కృషి విశిష్టమన్నారు. హిందీ "పెళ్లికానుక" కూడా గొప్ప కాసుకలు పొందాలని ఆకాంక్ష పరికారు.

తెలుగు తెలుపుగా శ్రీ అక్కినేని నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒక భాషలో తీసిన చిత్రాన్ని మరొక భాషలో నిర్మించవలసి వచ్చినప్పుడు కొందరికాలు కారలు పడే యిబ్బందులను కేవలమాత్రంగా పేర్కొన్నారు. ఏ నటుడికి తన నటన మాటికి మూసపాళ్ళు పంత్రిక్రకరంగావుండదని, "కృషి, కృషి, మరింత కృషి" అన్నమాత్రమే ఏకైక కారణమికనా ధ్యేయ మన్నారు. ఈ రజతోత్సవానికి కారకులైన ఆంధ్ర ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెల్పారు.

శ్రీ ధర్ ముగింపు ఉపన్యాసమిస్తూ నేటి సినిమాలో కథాపాలకంటే వాణిజ్యపుపాలు ఎక్కువన్నది లోకవిదితమని, తమిళంలో చిత్రంతీసినా, ఆంధ్రదేశంలో చిత్రంతీసినా దాని కారణం ఇందులోనేవున్నదంటున్నారు. ఇతర మార్కెట్లనుకూడా మద్రాసు పట్ట కలగడం దక్షిణ భారతీయులకు గర్వకారణం కాగలదన్నారు.

పండితులకు, పామరులకు నచ్చిన "పెళ్లికానుక" ఈ మధ్య నే విజయవాడలో రజతోత్సవం జరుపుకొన్నది.

ముడి ఫిలిము పార్టరీకి స్థలం

ఫ్రెంచి కంపెనీ ప్రవీణుల ఆమోదం.

ఉదకమండలం, నవంబరు 4: ఇక్కడి ఏర్పాటుచేయనున్న ముడి ఫిలిం ఫాక్టరీ స్థలం విషయంలో భారత ప్రభుత్వంతో సహకరిస్తున్న ఫ్రెంచికంపెనీ ప్రతినిధులకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అంగీకారం కుదిరింది. వీరు ఇవాళ ఫాక్టరీ నిర్మించదలచిన స్థలమును చూశారు.

ఈ ఫాక్టరీ నిర్మాణమునకు రు 8 కోట్లు ఖర్చు అవనవాకోరు. దీనికు ఎక్కువ కావలసిన ఫొటోగ్రఫీ, సినిమాలు ఎక్స్‌రేలకు కావలసిన ఫిలిము పుత్పత్తి అవుతుంది. పుత్పత్తి 1962 ఆఖరున ప్రారంభమవుతుంది.

లీప్‌జిగ్ యువజనులపై పాశ్చాత్య ప్రభావాలు

బెర్లిన్, నవంబరు 1: లీప్‌జిగ్ యువతీ యువకులు 'రాక్ అండ్ రోల్' పద్ధతిలో రాగి తిందనాలాడటం కమ్యూనిస్టు అధికారులకు ఒక సమస్యగా పరిణమించిందని కమ్యూనిస్టు పత్రిక లీప్‌జిగర్ వ్రాసింది.

ఆ రాష్ట్రం కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి హెర్ పాల్ ఫాలిక్ లీప్‌జిగ్ సీయరుకు వ్రాసిన లేఖలో ఆ విషయం పేర్కొన్నారట. తీర్మానములో నున్న ఈ పాశ్చాత్య పోకడలు, ప్రభావాలు తగ్గించగా నిర్మూలించటానికి చర్యలు తీసుకోమని నగర పాలక సంఘానికి సూచన చేశారు.

ఈయువకులు పొడవాటి జుత్తులు, అధ్యుదయ నిలువుచిత్రాలు ప్రదర్శించే టప్పుడు జాజాఅల్లరి చేస్తున్నట్లుకూడా అయన తెలిపారు. వాళ్ళ కాడీ చర్యల పట్ల పిల్లిదండ్రులు అంతగా పట్టించుకోవటం లేదనీ, కనుక ఆ పెద్దలపట్ల బహుటపెట్టి బహిరంగంగా విమర్శిస్తామని హెచ్చరిక అన్నారు.

బాలల ఉత్సవం:

ప్రత్యేక స్టాంపులు

న్యూఢిల్లీ, నవంబరు 4: ఈ నెల 14 వ బాలలదినోత్సవం జరుగుతుంది. ఆ సందర్భములో తపాలశాఖ ఒక ప్రత్యేక, 15 న. పై. విలువలు జారీచేస్తుంది. బాల్యదశలో విద్య, వినోదం, ఈ రెంటికీ సంబంధించిన ప్రాముఖ్యాన్ని మూడు చిత్రాలు పటిపై వుంటాయి. విలువపై రెండు వృత్తాలు గీసి వుంటాయి. కుడివైపున పెద్దగు బాలుడు గ్లోబును పరిశీలిస్తున్నట్లు ఎడమవైపు ఒక బాలుడు, ఒక బాలిక క్యాలెండర్ను అడుగుతున్నట్లు బొమ్మలు వుంటాయి.

విలువలు మధుర అరుపర్ రంగులో వుంటాయి

జరవాల్ (నుజర్ కే), నవంబరు 4: ప్రభుపట్నంలోని ప్రఖ్యాతి పొందిన నాథ దేవాలయంలో నిన్న జరిగిన కార్తీకపూర్ణిమ మహోత్సవానికి కేంద్ర సమాచార, ప్రసారశాఖా మంత్రి డా॥ బి. వి. కేస్కర్ ప్రధాన అతిథి

కిర్నూలు పుర పాలక సంఘం

అధ్యక్షుడు శ్రీ అలీఖాన్ రాజీనామా

కర్నూలు, నవంబరు 7: కర్నూలు పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ మహబూబ్ అలీఖాన్ తన అధ్యక్షుపదవికి రాజీనామా కమిషనరుకు మొన్నటి రోజున అందజేశారు. పురపాలక సంఘంలో పక్షాన పక్షం కాకుండా లేనందువల్ల పనులు జరగడం లేదని రాజీనామా లేఖలో ఆయన వివరించినట్టు తెలుస్తున్నది.

అధ్యక్షుని రాజీనామాను పరిశీలించేటందుకు ఈ నెల 10 వ పురపాలక సంఘ సమావేశం జరుగుతుందని కమిషనర్ తెలియజేశారు.

నమస్కారములు

మీకు పనికొరకులు చేర్చి, నెలకు వుంచి ఆదాయం పొందుతలచినట్లయితే మీరు మాకు వ్రాయండి లేదా దర్శకత్వ శిక్షణలు ఇంగ్లీషు లేక హిందీలో శ్రద్ధతో తెలుపగలము.

BOMBAY FILM SERVICE (A.P.M.) PHAGWARA (N.R)

రెడ్డి అండ్ కో. 1930 రిజిస్టర్డ్

శ్రీకృష్ణామృతము గోదావరిపుర్రం M.O. కర్నూలు

బాల్ని, మహాపాప చిత్ర, సూత్రదులకు, గాజు లికి కేంద్రాగుసలహా ఉచితం

ఏ రెచనము క్రమంగా లెనప్పుడు



లాక్సిల్ వాడండి

దాకలేదే మాదిరి, తక్కువగా, రుచిగా వుండు విరేచన కారకము

బెంగాల్ కెమికల్స్ [illegible]

ముద్రాసు సేల్సుకు డిస్ట్రిబ్యూటర్లు:

M/S. ఆర్. ఎం. గాంధీ & కో., 59, బందర్ వీధి, ముద్రాసు.

ఆంధ్ర సేల్సుకు డిస్ట్రిబ్యూటర్లు: M/S. పర్యిశాలాయిల్ ఫార్మసీ, కుమ్మరివీధి, విజయవాడ-1. విశాఖపట్టణం

HELPS A Good HARVEST

'ఎన్ఎఫ్' పంపులను అమర్చుకొని మీఫలసాయమును అధికపరుచుకోండి.



Phone: 2935

Grams: "FOUNDRY"

OUR PUMPS ARE FITTED WITH SUPERIOR BALL BEARINGS.

సుబ్బయ్య బ్రాంచ్ వినాయకనగర్ కాయంబత్తూరు

రిప్రజెంటేటివ్: యస్. జె. దాస్, కొత్తపేట, చంద్రగిరి.



దుచికరమైన ఈ బానిక్ తింటే బరువు పెరగడం అతి తేలిక. మీ నరాలకు పుష్టి చేకూర్చి, శక్తివంతంగాను, ఉత్సాహవంతంగాను చేస్తుంది.

జండూ వారి

జ్యోవనప్రాస

అవలేహ్యం

జండూ ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్.,

గోకలే రోడ్ సౌత్ బొంబాయి 28

Graphic 59-Z 3

రెక్సోనా సబ్బు మీ చర్మమును అతి సొగసుగానుంచును

RP 165-X52 TE

స్టాకిస్టులు:

కె. యస్. దామోదర్ & కో., 113, పెద్దనాయక్ వీధి, మద్రాసు-3.

పి. యస్. పార్థసారథి మెడికల్ స్టోర్స్, 14/342, మిల్ రోడ్డు, కోయంబత్తూరు

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor, Sambhu Prasad, Phone: Madras 2544 & 21747 Hyderabad: 1703.